నవ తెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
సోమవారం | సెప్టెంబర్ 04, 2023 | www.navatelangana.com

ఎస్సైకి బీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు

నవతెలంగాణ - పర్వతగిరి



పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌కు ఇటీవల నూతన ఎస్సైగా వచ్చిన ఎస్సై వీరభద్ర రావును ఆదివారం బీఆర్ఎస్ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ రతన్ రావు, గోపనపల్లి సర్పంచ్ పంజా మహేష్,గోరుగుట్ట తండా సర్పంచ్ బానోతు వెంకన్న నాయక్, కొంకపాక ఎంపిటిసి మోహన్ రావు, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు ఎర్రుల శ్రీనివాస్, గోపగాని రాజు గౌడ్, నాయకులు జంగిలి బాబు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అధాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఖానాపురం



సెప్టెంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరిగే జాతీయ లోక అదాలత్‌ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్సై మాధవ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు జాతీయ లోక్ అదాలత్ గురించి గ్రామ గ్రామాలు పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలో పేరుకుపోయిన చిన్న తరహా కేసులు ఇరు వర్గాలు రాజీ కుదుర్చుకొని కేసులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం కేసులు ఉన్న వారిని పోలీస్ స్టేషన్‌కి పిలిపించి సమస్యలు పరిష్కరించుకోవాలని ఎస్ఐ మాధవ్ గౌడ్ కోరారు.



గణపతి నవరాత్రి ఉత్సవాల

పనులు ప్రారంభం

నవతెలంగాణ కాశిబుగ్గ

కాశిబుగ్గ వర్తక సంఘం ఆధ్వర్యంలో కాశిబుగ్గ చౌరస్తాలో జరిగే గణపతి నవరాత్రి ఉత్సవాల పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. కాశిబుగ్గ వర్తక సంఘం అధ్యక్షుడు గుండేటి కష్ణమూర్తి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, డాక్టర్ గోనే జగదీశ్వర్, మండల శ్రీరాములు, ఓరుగంటి కొమురయ్య, బోడకుంట్ల వైకుంఠం, మండల ఓంకార మూర్తి, వెంకట్రాంరెడ్డి, డాక్టర్ ఈశ్వరయ్య, లింగయ్య, రాజు, చక్రపాణి, మనోహర్, శ్రీనివాస్, నగేష్, సాంబయ్య, సత్యనారాయణ, లక్ష్మి గణపతి సహకార పరపర సంఘం అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్, ప్రతినిధులు వేముల నాగరాజు, ములుక సురేష్, గాజుల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలు

వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ

నవతెలంగాణ-నర్సంపేట



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు చేపడుతామని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ప్రకటించారు. ఆదివారం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లోపీడీఎస్‌యు, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్ యు, ఏఐఎఫ్డీఎస్, వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం నిర్వహించడం నిర్వహించారు. సందర్భంగా పీడీఎస్‌యు వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి, పీడీఎస్‌యు డివిజన్ కార్యదర్శి గుర్రం ఆజేయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు పైసా గణేష్, ఏఐఎఫ్డీఎస్ నాయకులు మర్త నాగరాజు నాయకులు మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాలు విద్యారంగాన్ని విస్మరించటమే కాకుండా పూర్తి వ్యాపారమయం చేస్తున్నాయన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడం చేతకాని పాలకులకు విద్యార్థి సంఘాలను, మీడియా సంస్థలను విద్యా సంస్థల్లోకి రాకుండా రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన చేత మౌఖిక ఆదేశాలు జారీ చేయించిన కేసీఆర్ ప్రభుత్వ నిరంకుశ విధానాలను ప్రజలలో ఎండగడతామన్నారు.

ఎన్నికల ముందు ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పిన కేసీఆర్ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన నరేంద్ర మోడీ విద్యార్థి, యువతకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం కిందటి అసెంబ్లీ సమావేశాల్లో 22 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పి, కేవలం 5086 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం 6లక్షల మంది డీఎస్సీ అభ్యర్థులను మోసం చేయడమే అవుతుందన్నారు.

మరో వైపు సంక్షేమ, రెసిడెన్షియల్, స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టళ్లకు (ఎస్ఎంహెచ్) సొంత భవనాలు లేక, కనీస మౌలిక వసతులు లేక దళిత, గిరిజన, బడుగు, బలహీన, ముస్లిం, మైనారిటీ విద్యార్థులు అనేక ఇక్కట్ల పాలైతున్నారని తెలిపారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు మూడేండ్ల నుంచి పూర్తిస్థాయిలో స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల అనేక ఆర్థిక పరమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో విద్యార్థి, యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, విద్యారంగ అభివృద్ధికి చొరవ చూపాలన్నారు. లేకపోతే వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలక పవన్, వినయ్, సతీష్, నాగరాజ్, అనిల్, సురేష్ రవి తదితులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెద్దికి సన్మానం

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలోని మనుబోతుల గడ్డ గ్రామంలో నూతన కబారస్థాన్,మస్జీద్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని మండలంలోని మైనార్టీలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, కో ఆప్షన్ నెంబర్ ఎస్కే మస్తాన్, గ్రామ సర్పంచ్ వల్లపు సోమయ్య, మైనార్టీ సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, ఇమామ్, అన్వర్, పెద్ద ఇమామ్ సాబ్, కరీం పాషా తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ ఉద్యోగులకు తీరని వెతలు

నెలసరి వేతనాల కోసం ఎదురుచూపులు

సక్రమంగా అందని ఉద్యోగుల జీతాలు

ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు

నవతెలంగాణ-వరంగల్



ప్రభుత్వ ఉద్యోగులకు సక్రమంగా వేతనాలు అందకపోవడంతో సమస్యల వలయంలో చిక్కుకుంటున్నామని పలువురు గుస గుసలాడుకుంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు అంటే పని భద్రతతో పాటు సరైనా సమయానికి వేతనాలు అందుతాయని చాలాఎండ్ల నుండి ఉండేదని, ప్రస్తుతం పరిస్థితుల్లో ప్రభుత్వ ఉద్యోగు లకు వేతనాలు ఇచ్చే విషయంలో అందుకు విరుద్ధంగానే జరుగుతుందని ఈ విషయం ఎవరికీ చెప్పుకోలేని దుస్థితి నెలకొని ఉందని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. నీటి పారుదల, పోలీస్, జిల్లా గ్రంథాలయ, ఉపాధ్యాయులు, వంటి పలు డిపార్ట్మెంట్లో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు మొదటి వారంలో జీతాలు ఇవ్వవలసి ఉన్నప్పటికీ, ప్రతినెల జీతాలు సరైన సమయానికి రాకపోవడం వల్ల ప్రైవేట్ ప్రభుత్వ బ్యాంకులపై ఆధారపడి రుణాలు తీసుకొచ్చి తమ అవసరాలు తీర్చుకోవాల్సి వచ్చిన దుస్థితి నెలకొని ఉంది. ఏదైనా అనారోగ్య సమస్యలు ఎదురైనా ప్రైవేట్ పినాన్స్ అధిక వడ్డీలకు తెచ్చుకొని వైద్యం చేయించుకుంటున్నారనీ సమాచారం సరైన సమయానికి వేతనాలు రాక పోవడంతో ప్రతినెల చెల్లించాల్సిన ఇంటి అద్దె పాల బిల్లు, పేపర్ బిల్లు, పెట్రోల్, డీజిల్, కరెంట్ బిల్లు, పిల్లలకు చెల్లించే ట్యూషన్ ఫీజులు చెల్లించలేక పోవడంతో ఇంట్లో కుటుంబంలో కొంతమేరకు ఆర్థిక సమస్యలు ఎక్కువవుతున్నాయని, అదేవిధంగా ప్రతినెలా ఇఎంఐ చెల్లించే ఉద్యోగులకు సరైన సమయానికి జీతాలు రాకపోయేసరికి ఉద్యోగులు సమస్యల వలయంలో చిక్కుకుంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా అవసరం నిమిత్తం బ్యాంక్ రుణాలు తీసుకున్నవారికి ప్రతినెలా ఈఎంఐ చెల్లించ లేక పోయే సరికి చెక్కు బౌన్స్ అయి, ఫెనాల్టి పడుతున్నదని అందువల్ల సిబిల్ స్కోర్ కూడా తగ్గడం వలన బ్యాంక్ రుణాలు ఆలస్యంగా చెల్లించినారనే ఉద్దేశంతో రుణం మొత్తం తీరినప్పటికీ మళ్ళీ బ్యాంక్ రుణాలు ఇవ్వడం లేదని సమాచారం. ఇప్పటికైన ప్రభుత్వ ఉద్యోగులకు సక్రమంగా వేతనాలు అందించాలని పలువురు ఉద్యోగుల్లో చర్చ కొనసాగుతుంది. ఏదేమైనప్పటికీ ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల మొదటి వారంలోపే వేతనాలు చెల్లించాలని ఉద్యోగులు,ఉద్యోగ సంఘాల నాయకులు గుసగుసలాడుకుంటున్నారు.

ఎంపీటీసీకీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ - పర్వతగిరి

మండలంలోని చౌటపల్లి ఎంపిటిసి మట్టపెల్లి లావణ్య మామ భీం రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం దశదినకర్మలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొని లావణ్య కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల పంతులు, ఏఎంసి మాజీ డైరెక్టర్లు ఏకాంతం, రతన్ రావు, రైతు బంధు కో ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్,నాయకులు పెద్ద మాధవ రావు,చిన్న మాధవ రావు, కొంకపాక ఎంపిటిసి మోహన్ రావు,గోరుగుట్ట తండా సర్పంచ్ బానోతు వెంకన్న నాయక్, సిఎ రాజు, కొంకపాక, టి.సోమారం మాజీ సర్పంచ్‌లు గోపగాని రాజు గౌడ్, ఏర్పుల శ్రీనివాస్,నాయకులు జంగిలి బాబు తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం : వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణ - మట్టెవాడ



నిరుపేద ప్రజలకు సీఎం సహాయనిది అండగా నిలుస్తుందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం 33 వ డివిజన్‌కు చెందిన టి.శైలజ అనారోగ్యంతో ప్రవేట్ హాస్పిటల్ చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఎమ్మెల్యే నన్నపునేని వారికి సీఎం సహాయనిది ద్వారా లక్ష రూపాయల చెక్కును ఆదివారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూవైద్యం చేయించుకోలేని నిరుపేదలకు భారం కావద్దని ప్రభుత్వం నుండి లెటర్ ఆఫ్ క్రెడిట్ వైద్యం చేయించుకున్న వారికి సీఎం సహాయనిది ద్వారా సహాయం చేయడం జరుగుతుందన్నారు.పేదలకు వైద్యంలో ఎలాంటి ఇబ్బంది కలగకూడదు అని 1250 కోట్లతో 24 అంతస్థులతో సకల సదుపాయాలతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నామని అతి త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశంలో నియోజకవర్గాన్ని బ్రహ్మాండమైన అభివృద్ధి చేసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అత్యవసర సమయాల్లో వైద్యం కోసం ప్రజలు లెటర్ ఆ క్రెడిట్, సీఎం సహాయ నిధిని ఉపయోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, ముఖ్య నాయకులు హాజరయ్యారు.

బీఆర్ఎస్ ఉపాధ్యక్షులుగా ఆవుల శ్రీనివాస్

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా మండలంలోని రెడ్లవాడకు చెందిన బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ఆవుల శ్రీనివాస్ నియమితులయ్యారు. మండలంతోపాటు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్న శ్రీనివాస్ సేవలను గుర్తించి మండల ఉపాధ్యక్షులుగా నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులైన శ్రీనివాస్ ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి తన నియామకంపై కృతజ్ఞతలు తెలిపారు. ఆవుల శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు ఎన్నికవడం పట్ల గ్రామస్తులతో పాటు మండల నేతలు శుభాకాంక్షలు తెలిపారు. శాలువతో సన్మానించారు. ఎంపీపీ రమేష్ , జడ్పీటీసీ సరోజ హరికిషన్, మండల అధ్యక్షులు సంగని సూరయ్య, నెక్కొండ, రెడ్లవాడ సొసైటీ చైర్మన్లు మారం రాము, జలగం సంపత్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి, రెడ్లవాడ సర్పంచ్ శ్రీలత ప్రసాద్, ఉప సర్పంచ్ బర్ల వీరభద్రయ్య, తాటిపెల్లి శివకుమార్‌లకు శ్రీనివాస్ కృతజ్ఞతలు చెప్పారు.రైతు సమితి కన్వీనర్ జయరాం, మాజీ ఎంపీటీసీలు గొలుసు రమేష్, బట్టు రాములు, మేకల వెంకట నారాయణ, దూదియా, దేవేందర్ పాల్గొన్నారు. తన నియామకం తనపై మరింత బాధ్యత పెంచిందని ఈ సందర్భంగా శ్రీనివాస్ అన్నారు.

చలో హైదరాబాద్‌కు తరలి వెల్లిన పద్మశాలీలు

నవతెలంగాణ-మట్టెవాడ



పద్మశాలీల ఐక్యతను చటేవిదంగా పద్మశాలీ శంఖారావంకు తరలి వెళ్తున్నామని వరంగల్ జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షులు లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్ అన్నారు. చలో హైదరాబాద్ సభకు వరంగల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొత్తవాడలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం నుండి 200 మంది తో కూడిన కార్ల ర్యాలీని పద్మశాలీల జెండా అయిన పులి పతాకాన్ని ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆడెపు రవీందర్ మాట్లాడుతూ పద్మశాలీలకు రావలసిన రాజకీయ వాటాను తప్పకుండా రాజకీయ పార్టీలు ఇచ్చి పద్మశాలీల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరుకుంటూన్నమని లేని పక్షంలో ఈ పద్మశాలి శంఖారావమే పద్మశాలి ఉద్యమానికి అంకురార్పణ అవుతుందని ప్రతి పార్టీలకు కూడా ఒక గుణపాఠం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ శ్రీ వద్నాల నరేందర్, పద్మశాలి విద్యా విభాగం పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు నందాల చందర్ బాబు, రాష్ట్ర పోపా అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటల రాజు, పద్మశాలి రాజకీయ నాయకులు గుండేటి నరేందర్, ఉపాధ్యక్షులు సామల శ్రీధర్, పోప రాష్ట్ర నాయకు గోషికొండ సుధాకర్, ఎల్బీనగర్ సంఘం నాయకులు గొట్టిముక్కుల శ్రీనివాస్, న్యాయవాదులు అశోక్ సుధాకర్, కందగట్ల సదానందం సదానందం పాల్గొన్నారు.

నూతన ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ - పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో స్థానిక సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ సీతారామ చంద్ర స్వామి నూతన ఆలయ నిర్మాణానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరూరి రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లూనావత్ కమల పంతులు, స్థానిక ఎంపీటీసీ అత్తి రేవతి, ఉపసర్పంచ్ ఉప్పలయ్య, ఏఎంసి మాజీ డైరెక్టర్లు ఏకాంతం, రతన్ రావు, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ చిన్న పాక శ్రీనివాస్, కోంకపాక ఎంపిటిసి మోహన్ రావు, మాజీ సర్పంచ్‌లు రాజు గౌడ్, ఏర్పుల శ్రీనివాస్,మండల యూత్ విభాగం అధ్యక్షుడు గూడ నరేందర్ వర్మ,నాయకులు తొర్రి లక్ష్మణ్ యాదవ్, జంగిలి బాబు, వడ్లకొండ గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పోచమ్మ బోనాలు

నవతెలంగాణ - వరంగల్

నగరంలోని 12వ డివిజన్ మార్కండేయ కాలనీలో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మార్కండేయ కాలనీ నుండి పోచమ్మ మైదాన్ సెంటర్‌లోని పోచమ్మ దేవాలయం వరకు మహిళలు బోనాలతో ర్యాలీగా తరలి వెళ్లి భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించారు. కాలనీ అధ్యక్షుడు బూర రమేష్ అధ్వర్యంలో బోనాల కోసం ఏర్పాట్లు చేశారు.మార్కండేయ కాలనీ, వీవెర్స్ కాలనీ, స్నేహ నగర్, డాక్టర్స్ కాలనీ, బాలాజీ నగర్ తదితర కాలనీ మహిళలు వందలాది మహిళలు ఒకే సారి బోనాలు సమర్పించడంతో పండుగ వాతా వరణం నెలకొంది. కార్యక్రమంలో మార్కండేయ కాలనీ అధ్యక్షుడు బూర రమేష్, కాశేట్టి వేణు, చిలుక శ్రీధర్, బూర అరవింద్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గుడిబండ్‌లో...

హన్మకొండ గుడిబండల్ ప్రాంతంలోని కుమార్‌పల్లిలో పోచమ్మబోనాలు ఘనంగా జరిగాయి. మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పుచప్పుల్లతో ఆధ్వర్యంలో పోచమ్మ కు బోనాలు సమర్పించి యాట, కోళ్లతో మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు మారెమ్మకు, కనకదుర్గ పోచమ్మకు కొబ్బరికాయలతో మొక్కులు చెల్లించారు. ఈకార్యక్రమంలో సల్వాది లోకి, సల్వాది రాజారాం, సల్వాది బాబురావు, సల్వాది, ఎల్లస్వామి, సల్వాది సారంగ పాణి, గిద్దె కిరణ్, బూజుగుండ్ల శివరాజ్, మూల శ్రీను, ఆవుల సతీష్, గరిగె అశోక్, గరిగె బాల, పనికెల రాజేష్, ఆవుల రవి, సురాసి రమేష్, మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





నవతెలంగాణ
హనుమకొండ
సోమవారం సెప్టెంబర్ 04, 2023 www.navatelangana.com

భీమారంలో ఘనంగా పోచమ్మ బోనాలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ భీమారంలో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రేటర్ వరంగల్ 55డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అరూరి రమేష్ మరోమారు మూడవసారి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భీమారం విశ్వకర్మ పెద్దలు చెట్లపల్లి నరసయ్య, చెట్లపల్లి శ్రీనివాస్ కంచర్ల రాకేష్, కంచర్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం కడిపికొండ గ్రామానికి చెందిన భవన నిర్మాణ రంగాల కార్మికులు ఎంగలి రాజు ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులను భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం నాయకులు ఆదివారం పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు శ్రమశక్తి అవార్డు గ్రహీత బస్కే దశరథం, మారబోయిన రాములు, బస్కే భద్రయ్య, నార్లగిరి సుధాకర్, బాలరాజు, బస్కే నాగరాజు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన దాస్యం దంపతులు



నవతెలంగాణ - హన్మకొండ

రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినయ్ భాస్కర్ దంపతులకు పుష్ప గుచ్చాలు పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్యాంపు కార్యాలయ ఆవరణలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షులు, కోఆర్డినేటర్ బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో దాస్యం దంపతులు మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా చీఫ్‌విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ హంగు ఆర్భాటాలకు తావులేకుండా మానవాళి మనుగడకు నిరంతరం మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణకు హరితహారం దిగ్విజయంగా కొనసాగుతుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. నేటి ఆధునిక సమాజంలో మొక్కల పెంపకం అవసరమని, ప్రతి ఒక్కరు వారి ఇంటి ఆవరణలో మొక్కలు పెంచాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పరుశరాములు, నాయీమ్, టీజీవీ అధ్యక్షులు మోటె చిరంజీవి, బీఆర్ఎస్ వి రాకేష్ యాదవ్, టీజేఎస్ఎఫ్ అధ్యక్షులు పబ్బోజ్జు శ్రీకాంత్, చారీ, నాయకులు పస్తం అనిల్, ప్రభుదాసు,ఎజాస్ హుస్సేన్, మహేష్, అనిల్, పవన్ యూత్ నాయకులు కూచన సునిల్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.



భీమారంలో ఐశ్వర్య ట్రేడర్స్ ప్రారంభం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హన్మకొండ భీమారంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐశ్వర్య ట్రేడర్స్‌ను ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రేడర్స్ ప్రొప్రైటర్ కృష్ణాది రమేష్‌చారి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలనే సంకల్పంతో ఐశ్వర్య ట్రేడర్స్ బ్రాంచ్-2ను ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, డివిజన్ ప్రెసిడెంట్ అటికం రవీందర్ గౌడ్, బిఆర్ఎస్ హసనపర్తియూత్ ప్రెసిడెంట్ మేకల భగవాన్ రెడ్డి, మండలప్రెసిడెంట్ రజినీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆత్మకూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, జడ్పిటిసి సుభాష్ గౌడ్, జక్కుల రమేష్, గోవర్ధన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల

ప్రొఫెసర్ డాక్టర్ గాదే సమ్మయ్య

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత మొదటిసారి 6గురు ఫార్మసీ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక కోసం నోటిఫికేషన్ విడుదలైందని ఫార్మసీ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య(కాకతీయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసికల్ సైన్సెస్) తెలిపారు. ఐఏఎస్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్‌గా దాసరి హరిచందన ఉన్నారన్నారు. డిఫార్మసీ, బిఫార్మసీ, ఎంఫార్మసీ, ఫార్మా డి విద్యార్థులు, ఉద్యోగులు, ఫార్మసీ కౌన్సిల్‌లో రిజిస్టర్ చేసుకున్న వారందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఫార్మసీ డిప్లమా, డిగ్రీ, పీజీ, డాక్టరేట్ చేసిన వారందరూ ఎన్నికల్లో పోటీ చేయొచ్చని అన్నారు. ఫార్మసీ కౌన్సిల్‌లో మార్పు కోసం, ఫార్మసీ ప్రొఫెషనల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సెప్టెంబర్ 4వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నామినేషన్ ఫారాలు జారీ, 6వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నామినేషన్ ఫారాల స్వీకరణ, 15వ తేదీన నామినేషన్ ఫారాల ఉపసంహరణ, 16వ తేదీన అభ్యర్థుల ప్రకటన, 19వ తేదీ నుంచి 21 వ తేదీ వరకు బ్యాలెట్ పేపర్ల బట్వాడ, నవంబర్ 9వ తేదీన బ్యాలెట్ స్వీకరణ, నవంబర్ 10వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందని వెల్లడించారు. ఎన్నికల విషయంలో ఏమైనా అనుమానాలు సందేహాలు ఉంటే ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి కోటేశ్వరరావు (8121296397)ను సంప్రదించాలని సూచించారు.

దామెరను ఏమీ అభివృద్ధి చేశారో చెప్పాలి

నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంగా ఏర్పడి ఏడు సంవత్సరాలు కావస్తున్నదని ఏమీ అభివృద్ధి చేశారో చెప్పాలని బీజేపీ కాంటెస్ట్ ఎమ్మెల్యే విజయచందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన మండల కేంద్రంలో ప్రభుత్వ భవనాలు ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదని అన్నారు. దామెరలో ఇప్పటివరకు ఎన్ని డబుల్ బెడ్ రూములు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా చెప్పుకొని ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వేస్తున్న రోడ్లను రాష్ట్ర ప్రభుత్వ రోడ్లుగా చెబుతున్నారని అన్నారు. ఇప్పటివరకు దామెరంలో గ్రామపంచాయతీ భవనాన్ని సైతం నిర్మించలేదని అన్నారు. ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దామెర సర్పంచ్ గురజాల శ్రీరామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జంగిలి నాగరాజు, బుచ్చిరెడ్డి, రతన్ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి : ఎస్సై హరిత

నవతెలంగాణ-వేలేరు

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వేలేరు ఎస్సై డి హరిత ప్రకటనలో పేర్కొన్నారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 9వరకు హన్మకొండ నాలుగవ ఎంఎం కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమం ఉటుందన్నారు. యాక్సిడెంట్, కొట్టుకున్న, చీటింగ్, వివాహ బంధం, చిన్నచిన్న దొంగతనం, ఇతర రాజీ పడదగు కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని అనానరు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫిర్యాదు దారుడు, నేరస్తులు ఆధార్ కార్డు తీసుకుని హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు కోర్ట్ కానిస్టేబుల్ జి జ్ఞానేశ్వర్(8712685128, 9440776873)ను సంప్రదించొచ్చని సూచించారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-కాజీపేట

కేంద్రం బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తప్పికొట్టాలని, ఇందుకు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సీపీఐ(ఎం) కాజీపేట మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య పిలుపునిచ్చారు. మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మడికొండలోని ఎంఎం నగర్, కాజీపేట బాపూజీ నగర్, కాజీపేట చౌరస్తా, మార్కెట్ ఏరియాలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఓరుగంటి సాంబయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పాలనలో అధిక ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిరుద్యోగం, ఉపాధి రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ నేటికీ అమలు చేయకుండా ఉన్న ఉద్యోగాలను ఊడగొడుతున్నాడని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ విధానాలను అమలు చేస్తూ పేద ప్రజలను మరింత పేదలుగా మారుస్తున్నదని అన్నారు. సంపద మొత్తం కొద్ది మంది చేతుల్లో కేంద్రీకతమై ప్రజల మధ్య అసమానతలు పెరిగిపోతున్నాయన్నారు. దళితు, గిరిజన, మైనార్టీ వర్గాలే టార్గెట్‌గా కేంద్రం చట్టాలను మారుస్తూ వారికి ఉన్న హక్కులను కాలరాస్తున్నదని ఆరోపించారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయడం లేదని అన్నారు. కాజీపేటకు కోచ్ ఫ్యాక్టర్, బయ్యారం ఉక్కు పరిశ్రమ, నిజామాబాద్‌లో పసుపు బోర్డు, ములుగు గిరిజన యూనివర్సిటీ నేటికీ నెరవేరలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉపాధి హామీకి నిధులు తగ్గించి పేదలకు పని లేకుండా చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజలందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సంతి రవి, రాజు,మోహన్, గడ్డం అశోక్, కస్తూరి రాజు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ జెండా ఎగరేయడం ఖాయం

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమలో బీజేపీ జెండా ఎగరేయడం ఖాయమని, పెద్దమ్మ గడ్డను మోడల్ కాలనీ లిస్ట్‌లో చేర్చి తీర్చిదిద్దుతామని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి అన్నారు. బస్తీ బాటలో భాగంగా హన్మకొండ, పెద్దమ్మగడ్డలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఆయన మాట్లాడారు. నాలుగుసార్లు ఎమ్మెల్యే గా గెలిచిన వినయ్ భాస్కర్ పెద్దమ్మ గడ్డ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. దళితబంధు ఆశ చూపి పెద్దమ్మ గడ్డ దళిత బిడ్డల జీవితాలతో ఆడుకుటున్నాడని అన్నారు. సగం మందికిపైగా నివాస యోగ్యమైన ఇండ్లు లేవని, కొత్త రేషన్ కార్డులు కానీ, అర్హులైన చాలామందికి పెన్షన్లు రావడం లేదని చెప్పానరు. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ పథకం కింద నిధులిస్తున్నా అభివృద్ధి చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవయ్య బూత్ అధ్యక్షులు అశోక్, మహేందర్ వెంకట్, ప్రభువాసు, రాజు, కళ్యాణ్, రజిని, కౌసల్య, శాంతమ్మ, నిర్మల పాల్గొన్నారు.

చెట్టును ఢీకొట్టిన టాటాఏస్ వాహనం

ఒకరు మృతి, మరో నలుగురికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-కమలాపూర్

చెట్టును టాటా ఏస్ వాహనం ఢకొట్టిన ఘటనలో ఒకరు మృతిచెందగా, మరో నలుగురికి తీవ్రగాయాలైన సంఘటన కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామ శివారులో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం హసన్‌పర్తి మండలం పెంబర్తికి చెందిన కక్కెర్ల పృథ్వీ(18), కొయ్యడ రాకేశ్, జోరిక సందీప్, కట్టగోని పున్నం చందర్, మేకల గిద్యన్ టాటాఏస్‌లో పరకాలలో పెండ్లికి డీజే పెట్టి బరాత్ అనంతరం తిరిగి వస్తుండగా అంబాల గ్రామ శివారులో వాహనం చెట్టుకు ఢీకొంది. కక్కెర్ల పృథ్వి మృతిచెందగా, ఇతర నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. ఇందులో కొయ్యడ రాకేశ్ పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులను ఎంజీఎంకు తరలించారు. అతివేగం అజాగ్రత్తగా వాహనాన్ని నడిపి పృథ్వి మృతికి కారణమైన రాకేష్‌పై చర్యలు తీసుకోవాలని మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఎస్సీలకు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

ఎమ్మెస్పీ జిల్లా ఇన్‌చార్జి చంద్రమౌళి



నవతెలంగాణ - హన్మకొండ

ఈ నెలలో జరిటే పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించి, బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మెస్పీ జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి డిమాండ్ చేశారు. ఆదివారం నక్కలగుట్ట లోని ఓ ప్రైవేట్ హెూటల్‌లో జిల్లా కన్వీనర్ గాంగరపు శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీల వర్గీకరణ చేసి న్యాయం చేస్తామన్న బీజేపీ తొమ్మిదేండ్లు గడుస్తున్నా వర్గీకరణ బిల్లుఎ పార్లమెంట్లో ప్రవేశ పెట్టకుండా మోసం చేస్తున్నదని అన్నారు. మంద కృష్ణ మాదిగ పిలుపులో భాగంగా ఈ నెలలో నిరసన దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధనకు అన్ని రాజకీయ పార్టీలు, సంఘాల నాయకులతో కలిసి బీజేపీకి బుద్ధిచెబుతామని అన్నారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీల నియామకంలో భాగంగా ఎమ్మార్పీఎస్ కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షునిగా గద్దల సుకుమార్, ప్రధాన కార్యదర్శులుగా అంకిళ్ల రాజు, బొడ్డు శాంతి సాగర్, కార్యదర్శిగా గోవిందు రవికుమార్‌ను ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జన్ను దినేష్,మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో కన్వీనర్ రాజరపు భిక్షపతి, జిల్లెల మురళి, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దూడల శ్రీనివాస్, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు రవీందర్ పాల్గొన్నారు.



వ్యవసాయ బావిలో పడి యువకుడు మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి యువకుడు మృతిచెందిన సంఘటన ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... అక్కంపేట గ్రామానికి చెందిన యువకుడు నాగనబోయిన రాజు(28) 10 సంవత్సరాలుగా మానసిక స్థితి సరిగా లేదు. పనుల నిమిత్తం వ్యవసాయ బావి వద్దకు తండ్రి కుమారస్వామితో కలిసి వెళ్లాడు. బావి మోటార్ వేసేందుకు వెళ్లిన రాజు ప్రమాదవశాత్తు కాలు జారీ బావిలో పడి మృతిచెందాడు. గమనించిన తండ్రి తోటి రూతులతో కలిసి బావిలో నుంచి రాజు మృతదేహాన్ని తీసారు. పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు పంపించారు. తండ్రి కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

జర్నలిస్టులకు అండగా ఉంటాం : డాక్టర్ శ్రీనివాస్‌వర్మ



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

నిత్యం సమాజ సేవలో ఉంటున్న జర్నలిస్టులకు అండగా ఉంటామని పల్మనాజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ వర్మ అన్నారు. హనుమకొండ ములుగు రోడ్డు లోని వర్మ చెస్ట్ హాస్పిటల్‌లో ఆదివారం ఉచిత ఊపిరితిత్తుల వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం లేచినప్పటి నుండి రాత్రి వరకు అనినిత్యం వార్తలను సేకరించి, అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు చేరవేస్తున్న మీడియా ప్రతినిధులకు వారి కుటుంబాలకు తన వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు.సుమారు 500 మందికి ఉచితంగా పరీక్షలు చేసినట్టు తెలిపారు. 100 మందికి ఉచితంగా మందులు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు గౌడ్, టీడబ్ల్యూజే వరంగల్ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాస్, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డుకు మాస్టర్ జీ సుందర్‌రాజ్‌యాదవ్ ఎంపిక



నవతెలంగాణ- హనుమకొండ

మాస్టర్ జి విద్యాసంస్థల చైర్మన్, కుడా చైర్మన్ సుందర్ రాజుయాదవ్‌కు డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ అవార్డు దక్కింది. ఏటా వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ అవార్డులు అందజేస్తున్న విషయం విధితమే. ఇందులో భాగంగా శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ 20వ వార్షికోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సుందర్ రాజుయాదవ్‌కు అవార్డు అందజేశారు. కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలకు దీటుగా వరంగల్ నగరంలో మూడు దశాబ్దాల కిందట మాస్టర్ జీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ స్థాపించి ఎంతోమంది ఉపాధ్యాయు లకు , అధ్యాపకులకు ఇతర సిబ్బందికి జీవనోపాధిని ఆయన కల్పించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తూ అందరి మన్ననలను పొందుతున్నాడు. తెలంగాణవాదిగా మలిదశ ఉద్యమంలో చురుకైన ఉద్యమ నాయకుని పాత్ర కూడా పోషించారు. ప్రయివేట్ డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యాల జాక్ ఏర్పాటు చేసి జాక్ అధ్యక్షుడిగా ఉంటూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో పోరాటాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారు. తెలంగాణ అమరుడు తిరుపతి కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు లక్ష నినాదాలు లక్ష నివాళులు అనే మహత్తర కార్యక్రమ నిర్వహించారు. మలిదశ ఉద్యమం 2009 మొదలు నుంచి స్వరాష్ట్రం సాకరమయ్యేంత వరకు వివిధ దశల్లో వివిధ రూపాల్లో ఉద్యమానికి వెన్నెదన్నుగా నిలిచారు. అనంతరం తెలంగాణ పునర్నిర్మాణంలో ముఖ్య భూమిక పోషిస్తూ విద్య, ఉమ్మడి వరంగల్ అభివృద్ధిలో భాగమయ్యారు.

సేవా కార్యక్రమాలు

1993 నుంచి మాస్టర్ జీ కళాశాల ద్వారా జిల్లాలోని రెడ్క్రాస్, లయన్స్ క్లబ్, ఎంజీఎం ఆస్పత్రికి రక్తదానం శిబిరాలు నిర్వహణ. మాస్టర్ జీ సోషల్ సర్వీస్ సంస్థ ద్వారా 2010 నుంచి సేవా కార్య క్రమాల నిర్వహణ చేపట్టారు. అనాథలకు, వృద్ధు లకు ఆసరా అందిస్తున్నారు. అంతేకాకుండా కరోనా కష్టకాలంలో సీఎం సహాయ నిధికి సుందర్‌రాజ్ యాదవ్ రూ.1,00,000 విరాళం అందించారు. వందలాది మందికి నిత్యావసర సరుకులను అందించారు. కరోనా కాలంలోనూ సేవలందించిన వివిధ శాఖల సిబ్బందికి ఆహార పదార్థాలను అందించారు. ప్రస్తుతం సుందర్‌రాజుయాదవ్ వరంగల్ కుడా చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిసున్నారు. ఆయన సేవలు గుర్తించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డుకి ఎంపిక చేసినట్టు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ అమరేష్ తెలిపారు. ఈ అవార్డును శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ 20వ వార్షికోత్సవ వేడుకలలో హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించే కార్యక్రమంలో కేంద్ర రాష్ట్ర స్థాయి ప్రముఖులు అందజేయనున్నట్లు తెలిపారు.

ఘనంగా బోనం ఉత్సవాలు



నవతెలంగాణ-బచ్చన్నపేట

శ్రావణమాసం మొదలు కావడంతో బచ్చన్నపేట మండలంలోని గ్రామాలలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణులు మొదటగా పోచమ్మకు బోనాలు సమర్పించడంతో ఉత్సవాలు ప్రారంభం కావడంతో అనంతరం రెడ్డి కులస్తులు పోచమ్మతల్లికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన కలస్తులు తల్లిని చల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణుల సంబంధించిన వార్డ్ మెంబర్, జిల్లా ఉపాధ్యక్షులు కోడూరు మహాత్మ చారి, మండల ఉపాధ్యక్షులు కోడూరు వెంకటాచారి, రాములు నరసయ్య, అలాగే రెడ్డి కులస్తులల్లో కేబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని అనుబంధ గ్రామమైన అలియాబాద్‌లో ఐదు లక్షల సిడిఎఫ్ నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్‌ను ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదివారం ప్రారంభించారు. మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాలకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, మార్కెట్ చైర్మన్ గుజ్జారి రాజు, మార్కెట్ డైరెక్టర్ తాటికాయల వరుణ్, జ్యోతి యాకయ్య, గుడ్డేటి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి ఇవ్వాలి

రాపర్తి సోమయ్య, తాటికాయల రేణుక



నవతెలంగాణ-జఫర్‌గడ్

గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న వికలాంగులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి ఇవ్వాలని, గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు ఇల్లు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, గుడిసెల కమిటీ శాఖ కార్యదర్శి తాటికాయల రేణుక పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సాగరం క్రాస్ వద్ద వికలాంగుల మోడల్ కాలనీలో సీపీఎం పార్టీ, గుడిసెల కమిటీ శాఖ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వికలాంగుల కాలనీలో నీరు లేక గుడిసె వాసులు అనేక ఇబ్బందులు పడు తున్నారు తెలియజేశారు. గుడిసె వాసులకు మిషన్ భగీరథ పథకం ద్వారా నీరు అందించాలని డిమాండ్ చేశారు. వీధిలైట్లు లేక వికలాంగులు చీకట్లో మగ్గుతున్నట్లు, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వికలాంగుల కాలనీలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి వికలాంగుల మోడల్ కాలనీగా తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు ప్రతి ఒక్కరికి గృహలక్ష్మీ పథకం ఇల్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతున్న వికలాంగుల మోడల్ కాలనీ ప్రభుత్వం పట్టించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు, గుడిసె వాసులు, కాట సుధాకర్, నల్లతీగల శ్రీనివాస్, రజిత, అనిత, కవిత, ఆకోజు రజిత, అలువమ్మ, శోభ, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల పేరుతో పాఠశాలలకు సెలవు ప్రకటించడం సరికాదు : ధర్మబిక్షం



నవతెలంగాణ-నర్మెట్ట

మండల కేంద్రంలోని మల్కపెట గ్రామంలో ఎస్ఎఫ్ఐ నాయకుల సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని వల్మిడి గ్రామంలో బ్రహ్మోత్సవాల పేరుతో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు స్కూల్లకు సెలవులు ప్రకటించడాన్ని ఎస్ఎఫ్ఐ ఖండిస్తుందని జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం అన్నారు. ప్రజల కోసం పని చేయాల్సిన ప్రజా ప్రతినిధులు వస్తున్నారని జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థలు సెలవు ప్రకటించడం అంటే విద్యా వ్యవస్థను వెనక్కి నెట్టడం అవుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల అనుమతి లేకుండ నిర్ణయం ఎలా తీసుకుంటారన్నారు. తల్లి దండ్రుల నుండి కష్టపడి ఫీజులు కడుతుంటే కనీసం వారితో చర్చ కూడా జరపకుండా నిర్ణయం ఎలా తీసుకుంటారన్నారు. ప్రజలకోసం పని చేయాల్సిన ప్రజా ప్రతినిధులే సెలవులు కోరడం వారికి అధికారులు మద్దతుగా ఉండటం ఏమిటని ప్రశ్నించారు. ఒక వేళ రద్దీ ఎక్కువగా ఉంటే ఆచుట్టు పక్కల గ్రామాల ఉండే పాఠశాలకు ఇవ్వాలి కానీ ఎక్కడో ఉన్న తరిహేప్పుల లాంటి గ్రామాల్లో, జిల్లా మొత్తం కూడా సెలవు ఇస్తున్నట్టు ప్రకటించిన జిల్లా కలెక్టర్, జిల్లా విద్యా శాఖ అధికారులు వెంటనే పునర్ ఆలోచన చేసి సెలవును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐడీఎస్‌వో జిల్లా నాయకులు రాంసింగ్ అనిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు యాకన్న, హుస్సేన్ నాయకులు ప్రదీప్ పాల్గొన్నారు.

లేబర్ కార్డు రిజిస్ట్రేషన్‌కు తంబుతో తంటాలు

ఓటీపీ ద్వారా అమలు చేయాలని కార్మికుల విన్నపం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

రాష్ట్ర వ్యాప్తంగా జూలై 1 నుండి భవన నిర్మాణ, ఇతర రంగాలకు సంబంధించిన కార్మికులు కార్మిక శాఖలో కార్మికులుగా తాము నమోదు చేసుకొనుటకు గతంలో కార్మికునికి సంబంధించిన ధ్రువ పత్రాలు అన్ని మీ సేవలో సమర్పించినట్లయితే కార్మికులు తాము నమోదు చేసుకున్నట్లు చలానా ఇచ్చేది. ఇట్టి చాలానా కార్మిక శాఖలో అందజేసినట్లయితే వారు కార్మికుని రిజిస్ట్రేషన్ ఐడి కార్డు ఇచ్చేది. 2023 జూలై 1 నుండి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల ప్రకారం కార్మికుడు తప్పనిసరి మీ సేవలో డివైస్ ద్వారా బయోమెట్రిక్ ఇవ్వవలసిన అవసరం ఏర్పడింది. దీని ద్వారా కార్మికుల చేతి వేలిముద్రలు సరిగా రానివారు, లేబర్ కార్డు తీసుకోలేని పరిస్థితి నెలకొందని సంబంధిత అర్హులైన కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సమాలోచన చేసి ఓటిపి ద్వారా కార్మికులకు కార్మిక శాఖ కార్యాలయంలో నమోదు చేయుటకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

బయోమెట్రిక్ విధానంలో సవరణలు చేయాల్సి ఉంది :
ఆర్.కుమారస్వామి జిల్లా కార్మిక శాఖ సహాయ అధికారి, జనగామ

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు తాము కార్మిక శాఖలో నమోదు చేసుకొనుటకు బయోమెట్రిక్ విధానం తప్పనిసరి చేసినది. దీని ద్వారా కొంతమంది కార్మికులకు ఇబ్బందులు ఏర్పడుతున్నవని మా దృష్టికి వచ్చినది. ఇప్పుడున్న బయోమెట్రిక్ విధానములో కొన్ని మార్పులు చేసి ఐరిష్ విధానం లేదా ఓటీపీ ద్వారానైనా కార్మికులు నమోదుచేసుకొనుటకు భవిష్యత్తులో సవరణలు చేసే అవకాశం ఉంది.

నేషనల్ లోక్ అదాలకు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్

పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు నేషనల్ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై మహేందర్ ప్రకటన విడుదల చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ 1నుండి 9తేదీ వరకు జనగామ కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ఉంది కాబట్టి మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయబడుతుందని, యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసులకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగ తనం కేసులు, ఇతర రాజీ పడదగు కేసులు, మొదలైనవి ఈ నేషనల్ లోకదాలత్‌లో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చు, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు.

డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి అమెజాన్ కొత్త కార్యక్రమాం



నవతెలంగాణ - హైదరాబాద్

భారత మార్కెట్లో వృద్ధి మరియు దీర్ఘకాలిక సంభావ్యత మరియు భారతదేశంలోని మిలియన్ల మంది వినియోగదారులు మరియు విక్రేతలకు సేవ చేసే అవకాశం గురించి మేము సంతోషిస్తున్నాము. 2030 నాటికి మా వ్యాపారాలన్నింటిలో 15 బిలియన్ డాలర్ల మేర పెరుగుతున్న పెట్టుబడిని మేము ఇటీవల ప్రకటించాము. 21వ శతాబ్దంలో భారతదేశ వృద్ధిలో భాగస్వామిగా కొనసాగుతామ్ము అని అమెజాన్ యొక్క భావి కార్యక్రమాలను పంచుకుంటూ అమెజాన్ ఎస్‌వీపీ ఇండియా, ఎమర్జింగ్ మార్కెట్స్ అమిత్ అగర్వాల్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన అమెజాన్ సంభవ్ సదస్సు యొక్క నాల్గవ ఎడిషన్‌లో ఆయన ఈ విశేషాలను వెల్లడించారు. అమెజాన్ అమెజాన్ స్భావ్ అనేది డిజిటల్ ఇండియా కోసం అనంతమైన అవకాశాలను అన్‌లాక్ చేయడానికి ఉత్తమ మార్గాలపై ఉత్తేజపరిచే చర్చల కోసం విధాన రూపకర్తలు, ప్రముఖ పరిశ్రమ నాయకులు, స్టార్టప్‌లు మరియు అమెజాన్ నాయకత్వాన్ని ఒకచోట చేర్చి అమెజాన్ హోస్ట్ చేసే వార్షిక ఆలోచనా నాయకత్వ సదస్సు. ఈ కార్యక్రమంలో, అమెజాన్ తమ భారతదేశ ప్రతిజ్ఞలకు అనుగుణంగా భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ మరియు ఎగుమతులను పెంచడానికి కొత్త కార్యక్రమాల శ్రేణిని ప్రకటించింది.

పర్యాటక కేంద్రంగా వల్మిడీ

నవతెలంగాణ-పాలకుర్తి

దక్షిణ అయోధ్యగా పేరుగాంచి భద్రాద్రిగా వెలుగొందుతున్న జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడి టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అభివృద్ధి పనులను ముమ్మరం చేశారు. భద్రాద్రి, యాదాద్రి తరహాలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సీఎం కేసీఆర్ సహకారంతో పర్యాటక పనులకు శ్రీకారం చుట్టారు. భద్రాద్రి యాదాద్రి లను తలపించే విధంగా కానీ విని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి పర్యాటకుల మనసులను దోచుకున్నారు. టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సుమారుగా 30 కోట్ల నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పనులను పూర్తి చేసి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం చేశారు. భద్రాద్రి తరహాలో ఆలయాన్ని అన్ని రంగులతో అభివృద్ధి చేయడంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రామాయణాన్ని రాసిన వాల్మీకి మహర్షి వల్మీడీ గ్రామంలో తపస్సు చేసి రాశారని అందుకే వాల్మీకి ఆ పేరు వచ్చిందని స్థానికులు తెలిపారు. రాముడు అడుగు వీడిన ప్రదేశంగా తమ అడుగులను నేటికీ నిదర్శనంగా కనిపిస్తూ ఉంటాయి. శ్రీరామ నవమి సందర్భంగా వల్మీడీలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. వందల ఏళ్ల క్రితమే తలంబ్రాలు వల్మిడి గుట్ట పైకి తీసుకువచ్చి ప్రతి ఏడాది కళ్యాణం నిర్వహించేవారు.

శ్రీరామ నవమి సందర్భంగా కళ్యాణానికే పరిమితమైన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చారిత్రాత్మకంగా పేరు ప్రతిష్టలుగాంచిన వల్మీడి ఆలయాన్ని అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉందని, ఈ ప్రాంతానికే ప్రాముఖ్యత గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివద్ధి చేయాలనే దఢ సంకల్పంతో అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. రామాలయంతో పాటు మునుర్లగుట్టకు తీగల వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆలయ ప్రాంగణంలో వేద పాఠశాల స్థాపనకు చర్యలు చేపట్టుచున్నారు. అన్ని హంగులతో అభివృద్ధి చెందిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమయింది. ఆలయ ప్రారంభానికి చిన్న జీయర్ స్వామితో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, ఇంద్రకరణ్ రెడ్డిలు నేడు జరిగే రామాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు. ప్రారంభోత్సవ పనులను జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌లు పనులను పర్యవేక్షిస్తున్నారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు త్రాగునీటి ఇబ్బంది కలగకుండా పంచాయతీరాజ్ శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు డిఆర్డిఒ రామ్ రెడ్డి పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు పారిశుద్య కార్మికులతో పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా కృషి చేస్తున్నారు.

భద్రాద్రి, యాదాద్రి తరహాలో అభివృద్ధి
సీతారామచంద్రస్వామి ఆలయ ప్రారంభానికి సర్వం సిద్ధం
నేడు మంత్రులచే ఆలయం ప్రారంభం
హాజరుకానున్న చిన్న జీయర్ స్వామి, మంత్రులు హరీష్ రావు, ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, ఇంద్రకరణ్ రెడ్డి



ఆలయ ప్రారంభోత్సవానికి భారీ పోలీస్ బందోబస్తు : సీఐ విశ్వేశ్వర్

నేడు జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు నిర్వహించాం.ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు జనగామ డిసిపి పర్యవేక్షణలో నలుగురు ఏసీపీలు, 15 మంది సీఐలు, 25 మంది ఎస్ఐలతో పాటు 300 మంది పోలీసు బందోబస్తు నిర్వహించామని తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో నాలుగు పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశామని అన్నారు. చిన్న జీయర్ స్వామి తో పాటు మంత్రుల పర్యటనలో మూడు ఎలిప్యాడ్లను ఏర్పాటు చేశామని, ఒకటి పాలకుర్తి తహసిల్దార్ కార్యాలయం సమీపంలో, రెండు వల్మీడీ ఆలయ సమీపం లో ఏర్పాటు చేశామన్నారు. నిరంతరం పర్యవేక్షించేందుకు రెండు పోలీస్ పెట్రోలింగ్ వాహనాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆలయ ప్రారంభోత్సవానికి హాజరయ్యే భక్తులకు ఆర్టీసీ సేవలు అందుబాటులో ఉన్నాయని, మెట్ల వరకు మాత్రమే అనుమతి ఉందని అన్నారు. గుట్ట పైకి వెళ్లేందుకు దివ్యాంగులకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశామని తెలిపారు. వాహనదారులు డ్రైవర్లను తప్పకుండా తీసుకొని రావాలని, సందర్శకులను గుట్టపైన దింపివేసి తిరిగి కిందికి రావాలని సూచించారు. ఆలయ ప్రారంభానికి హాజరయ్యే భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు.

భద్రాద్రి,యాదాద్రి తరహాలో అభివృద్ధి
కోడూరు నరసింహారెడ్డి, ఆలయ నిర్మాణ కర్త



మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో వల్మిడి ఆలయాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేస్తున్నాం. సీతారామచంద్ర స్వామి ఆలయంతో పాటు పక్కనే ఉన్న మునుల గుట్టకు తీగల వంతెన నిర్మాణానికి పనులు చేపట్టాల్సి ఉన్నది. ప్రజలందరి భాగస్వామ్యంతో ఆలయాన్ని అభివృద్ధి చేశాం. టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం. 10 కోట్ల నిధులతో ప్రారంభమైన ఆలయ నిర్మాణ పనులు 30 కోట్లకు చేరాయి. పూర్తిస్థాయిలో అన్ని హంగులతో అభివృద్ధి చెందేందుకు నిధులను మంజూరు చేసేందుకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కృతనిశ్చయంతో ఉన్నారు. ఆలయాన్ని అన్ని రంగులతో తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాను.

వల్మిడి ఆలయంకు గొప్ప చరిత్ర
పాలకుర్తి ఆలయ అర్చకులు డివిఆర్ శర్మ



వల్మిడిలో గల సీతారామ చంద్రస్వామి ఆలయం చరిత్ర గొప్పది. ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వాల్మీకి మహర్షి వల్మీడీలో తపస్సు చేసి రామాయణాన్ని రచించారని చరిత్ర ఆధారాలు చెబుతున్నాయి.

ఆలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి
వీరమల్ల జైహింద్, ఆలయ కమిటీ చైర్మన్



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దఢ సంకల్పంతో శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేశారని, ఆలయ ప్రారంభోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ధరల అదుపులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

నవతెలంగాణ-జనగామ



పెరిగిన నిత్యవసర సరుకులు ధరను అదుపు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అన్నారు. సీపీఎం పార్టీ పిలుపు మేరకు ఆదివారం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోనిసంజయ్ నగర్ 14,15,16,17 వార్డులను కలిపి స్థానిక చమన్ ప్రాంతంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షను జోగు ప్రకాష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పట్టణ కమిటీ సభ్యులు బొట్ల శ్రావణ్ అధ్యక్ష వహించగా సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వాలు విఫలమయ్యాయి అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయకపోతే ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారు అన్నారు. రాష్ట్రంలో అవసరం ఉన్న వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగం ఉపాధి లేక నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారన్నారు. ఉపాధి పథకానికి కేటాయింపులు కుదించడంతో కూలీల బ్రతుకులు ఆగమాగం అయ్యాయన్నారు. మహిళల బతుకులు ఛిద్రం అవుతున్నాయన్నారు. కుల,మత ఘర్షణలు, మానభంగాలు హత్యలు పెరిగిపోయాయి అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఒకవైపు పేదలపై భారాలు వేస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ మరోవైపు కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు కేంద్ర బిజెపి ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలను రాయితీ ఇస్తుందన్నారు. కేంద్రం రాష్ట్రాల హక్కులను హరిస్తున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుండి 7 వరకు సీపీఎం నిరసన కార్యక్రమాలకు పిలుపు నిచ్చిందని తెలిపారు.ఇందులో భాగంగా జనగామ పట్టణ కేంద్రంలో దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. నిత్యవసర సరుకుల ధరలు2014లో ఉన్న ధరలను పరిశీలిస్తే నేడు 50 శాతం నుండి 200 శాతం వరకు సరుకుల ధరలు పెరిగాయని తెలిపారు. కూరగాయల ధరలు ఈ నెలలోనే 37% వరకు పెరిగాయన్నారు.నిత్యవసర సరుకులపై 12-18 శాతం పన్నులు వేయడంతో అని వార్యంగా ధరలు పెరుగుతున్నాయన్నారు. దీనికి తోడు విద్య, వైద్యం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి రావడంతో ప్రజలు అప్పులు చేస్తూ ఒడ్డి కోరల్లో చిక్కుకుంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలని, మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టపరిచి, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని డిమాండ్ చేశారు. పేదలపై వేసిన పన్నుల భారాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. అలాగేకార్పొరేట్ సంస్థలపై ఆదాయపు పన్నును 50 శాతానికి పెంచాలన్నారు. ఉపాధి హామీ పనులకు కేటాయిం పులను మూడు రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. విద్య వైద్య సౌకర్యాలు ఉచి తంగా కల్పించాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ ఆవాసాలు కల్పించి కేంద్ర ప్రభుత్వ కాళీ ఉద్యోగులను వెంటనే భర్తీ చేయాలి అని డిమాండ్ చేశారు.

ఈ కార్య క్రమంలో సీపీఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, నాయకులు దూసరి నాగరాజు, వలబోజు కళ్యాణ్, పాము శ్రీకాంత్, కచ్చు గళ్ళ వెంకటేష్, కుమ్మ గోని రాజు, వలబోజు సిల్వర్ ఉపేందర్.పరిష సాయి మల్లయ్య, మంగ శ్రీకాంత్ చింత కింది సోమన్న తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి నేను చేస్తే, తను చేశానని చెప్పడం దౌర్భాగ్యం

కడియంపై, ఎమ్మెల్యే రాజయ్య పరోక్ష వ్యాఖ్యలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సీఎం కేసీఆర్ నాయకత్వం, నియోజక వర్గ ప్రజల పక్షాన అభివృద్ధి పనులు తాను చేసుకుంటూ పోతే, మనం చేసిన పనులనే వేరేవారు చేశానని చెప్పుకునే దౌర్భాగ్య పరిస్థితి ఇక్కడ ఉందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య అన్నారు. ఆదివారం మండలంలోని నమిలిగొండ శివారులో 2కోట్ల 65లక్షల వ్యయంతో నిర్మించిన మినీ క్రీడా స్థలాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మరోమారు పరోక్షంగానే కడియం శ్రీహరి పై కీలక వ్యాఖ్యలు చేశారు. పనులు చేసి నిత్యం ప్రజల్లో ఉండేది ఒకరైతే, ఎక్కడో ఉండి పనులు చేశానని చెప్పడం సరైనది కాదన్నారు. స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీ గతంలోనే అయ్యేదని, మున్సిపాలిటీ కాకుండా ఎవరు అడ్డుపడ్డారో ప్రజలకు తెలుసునని, సొమ్ము ఒక్కడిదైతే, సోకు ఒకరిదన్న చందంగా తయారైందని ఎద్దేవా చేశారు. ఇక్కడే పుట్టాని ఇక్కడే పెరిగి, విద్య ద్వారానే ఈ స్థాయికి వచ్చానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమ సమయంలో 18 ఎస్సై, 7సీఐల పహారాలో కస్తూర్బా, మోడల్, మైనార్టీ సంక్షేమ పాఠశాలలకు శంఖు స్థాపన చేశానని, ఉన్నత చదువు చదివి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజానికి మంచి పేరు తీసుకొచ్చే స్థాయికి ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలెవ్వరూ దిగ్భ్రాంతికి లోనవకుండా, వన్ నేషన్, వన్ ఎలక్షన్ రాబోతుందని, ఏదైనా చేర్పులు మార్పులు జరిగే అవకాశం లేకపోలేదని అన్నారు. 10 ఏండ్లుగా బీఆర్ఎస్ పార్టీలో ఉన్నామని, ఎన్నికలు కూడా వాయిదా పడే అవకాశం ఉన్నదని, ఎన్నికలు ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్‌లో జరగొచ్చని, అప్పటివరకూ ప్రజలంతా నిబ్బరంగా ఆత్మ స్థైర్యంతో ని బ్బరంగా ముందుకెళ్లాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి కందుల రేఖ, ఏఎంసీ చైర్మన్ గుజ్జరీ రాజు, వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, సర్పంచ్ సురేష్ కుమార్, ఎంపిటిసీలు గన్ను నర్సింహులు, దయాకర్, తాటికొండ రమేష్, ప్రసాద్, మల్లేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



సంసార జీవితం నాశనం చేసినందుకే హత్య

శివునిపల్లి హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తమ పచ్చని సంసార జీవితం నాశనం చేసినందుకే హత్య చేయాలని నిర్ణయించుకున్నారని, పక్కా ప్లాన్‌తో హత్య చేసి తన కక్షను తీర్చుకున్నాడు. ఈనెల 25న స్టేషన్‌ఘనపూర్ మండలం శివునిపల్లిలో జరిగిన తీగల కరుణాకర్ హత్య కేసులో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని కోర్టుకు రిమాండ్ చేశారు. కేసు వివరాలను ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ శ్రీనివాస్ రావు వెల్లడించారు. మండలంలోని శివునిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన తీగల యోబు, మరియా దంపతుల రెండవ కుమారుడు కరుణాకర్ హైదరాబాదులో ప్రైవేట్ ఉద్యోగం విజయం చేస్తున్నాడు. అదేవిధంగా శివునిపల్లికి చెందిన చిక్కుడు నాగరాజు (34) హమాలీ పని చేస్తుంటాడు. గ్రామ శివారులో వారిరువురి వ్యవసాయ భూములు పక్కపక్కనే ఉన్నాయి. ఈ క్రమంలో కరుణాకర్‌కు నాగరాజు భార్య మమతకు మధ్య పరిచయం ఏర్పడింది. గతంలో కూడా ఆర్థిక లావాదేవీల విషయమై పలుమార్లు గొడవలు జరిగాయని తెలిపారు. ఈనెల 25న హైదరాబాదులో ఉన్న కరుణాకర్, నాగరాజు భార్య మమతకు ఫోన్ చేయగా ఇంట్లో ఉన్న నాగరాజు ఫోన్ లిఫ్ట్ చేశాడు. ఇది గమనించని కరుణాకర్ తాను సాయంత్రం నిన్ను కలుస్తానని చెప్పగా, ఇది విన్న నాగరాజు కోపంతో రగిలిపోయాడు. ఈ విషయమై పలుమార్లు భార్య మమతను నిలదీసి, కరుణాకర్‌ను చంపేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ క్రమంలో సాయంత్రం ఆమెకు మరోసారి ఫోన్ రావడంతో, ప్రతీసారి కలుసుకొనే వేపచెట్టు దగ్గరకు రాగా, ముందస్తుగా వేసిన పథకం ప్రకారం.. ఇద్దరూ కలిసి మామిడి తోట వద్దకు వెళ్లారు. గమనించిన నాగరాజు కత్తితో దాడికి దిగగా అక్కడికక్కడే కరుణాకర్ ప్రాణాలు విడిచాడని నిర్ధారించుకుని ముందుగా కరుణాకర్ తెచ్చిన బైకును దగ్గర్లోని చెరువులో వదిలి, మరలా వచ్చి, ఇంటి వద్ద కత్తిపెట్టి, హత్య జరిగిన ప్రదేశంలో ఎవరికీ అనుమానం రాకుండా కొబ్బరికాయలు, కుంకుమ చల్లి, మృతదేహాన్ని తన వెంట తెచ్చిన కచ్చు వలలో మూట కట్టి తనకున్న ఎక్సెల్ వాహనంపై చెరువులో పడేసి వెళ్లి, మృతుడి సెల్‌ఫోన్ జాఫర్‌ఘడ్ మండలం తమ్మడపల్లి(జీ)బండ ప్రాంతంలో ధ్వంసం చేశాడు. తీగల కరుణాకర్ కనిపించక పోవడంతో కుటుంబీకులు చుట్టుపక్కల గ్రామాలు, బంధువుల ఇండ్లలో వెతికారు. అతని ఆచూకీ కోసం పోలీసులను కూడా ఆశ్రయించారు. ఈ మేరకు నిందితులు స్వయంగా పోలీసులకు లొంగిపోయి అందించిన ఘటనా వివరాలు పోలీసులకు తెలుపగా, స్టేషన్ ఘనపూర్, రఘునాథపల్లి సీఐలు రాఘవేందర్, శ్రీనివాస్ రెడ్డి చెరువు వద్దకు చేరుకొని గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని బయటికి తీయించారు. మృతుని బంధువులు ఇచ్చిన పిర్యాదుపై విచారణ జరుపగా భార్యభర్తలు ఇద్దరూ కలిసే ఈ ఘటనకు పాల్పడ్డారని, నిందితుల కుటుంబ సభ్యులకు ఏలాంటి సంబంధం లేదని, నిందితుల నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, కత్తి, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్ట్ చేసినట్లు ఏసిపి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశంలో సీఐ రాఘవేందర్, ఎస్సై నాగరాజు, ఏఎస్ఐ రాజమౌళి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండగ

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోనీ అక్కరాజుపల్లి గ్రామంలో శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం గ్రామ దేవత పోచమ్మ తల్లికి భక్తి శ్రద్ధలతో బోనాల పండగ ఘనంగా గ్రామస్థులు నిర్వహించారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
సోమవారం | సెప్టెంబర్ 04, 2023 | www.navatelangana.com

అభివద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరికలు : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-పెద్దవంగర

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పలువురు యువకులు, నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం పాలకుర్తి మంత్రి క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని రాజామాన్‌సింగ్ తండాకు చెందిన పలువురు నాయకులు సర్పంచ్ గుగులోతు పటేల్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మంత్రి ఎర్రబెల్లి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో గుగులోతు సేట్ రామ్ నాయక్, గుగులోతు సురేష్, భూక్యా బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

సీతారాముల విగ్ర ప్రతిష్టాపన విజయవంతం చేయాలి : ఎంపీటీసీ

చీకటాయపాలెం ఎంపీటీసీ



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

సోమవారం వాల్మీడీలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని చీకటాయపాలెం ఎంపీటీసీ వేల్పుగొండ అలివేలు సోమన్న అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గుడి ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, చిన్న జీయర్ స్వామి వస్తున్నారని మండల ప్రజలు గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

హుస్సేన్ నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్ర



నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి మండల కేంద్రంలో సెప్టెంబర్ 4న జరిగే పల్లె పల్లెకు బిజెపి ఇంటింటికి హుస్సేన్ నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్ర వాల్‌పోస్టర్‌ను మండల అధ్యక్షులు పంజాల దేవరాజ్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోలేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర బిజెపి పార్టీ ఆమోదించిన పేద ప్రజల పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయేలా మనలో ఒకడిగా మానుకోట అభివద్ధికి అడుగులు వేస్తున్న గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ సెప్టెంబర్ 4వ ఇనుగుర్తి మండల కేంద్రంలో పల్లెపల్లెకు బిజెపి ఇంటింటికి ప్రజా ఆశీర్వాద యాత్ర ప్రారంభిస్తున్నారని, ఇనుగుర్తి మండల పరిసర ప్రాంతాల యువతి యువకులు నరేంద్ర మోడీ అభిమానులు అందరం, మమేకమై ప్రజా ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయడం యువకులకే సాధ్యమని అన్నారు. కుటుంబ పాలన రాజకీయాన్ని అంతం చేయడానికి ఇదే మొదటి అడుగు కాబట్టి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాన్సాని ప్రభాకర్ రెడ్డి, వల్లంల రాజేందర్ యాదవ్, నాగరాజ్, మందుల బాబు, సీనియర్ నాయకులు ముకుంద రెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, తెలంగాణ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు ఇరువురు వేరు వేరుగా ఓ వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం మండల పరిధిలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన మద్దెల సాయిమల్లు-శోభ దంపతుల కుమారుడు సుమన్-ప్రియాంక వివాహ వేడుకలు తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని బాలాజీ గార్డెన్ జరిగాయి. మంత్రి ఎర్రబెల్లి నూతన దంపతులకు పట్టు వస్త్రాలు అందించి ఆశీర్వదించారు. వారివెంట కొడకండ్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్తినేని రమాదేవి శ్రీనివాస్, ఉపసర్పంచ్ కొమ్మాల శ్రీనివాస్, ఉప్పాల ఉపేందర్, గుమ్మడివెల్లి వెంకటేశ్వర్లు, మద్దెల గురువయ్య తదితరులు ఉన్నారు.

బీజేపీలోకి భారీగా చేరికలు



నవతెలంగాణ-నర్సింహులపేట

డోర్నకల్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేస్తామని డోర్నకల్ బిజెపి ఆశావాహ అభ్యర్థి, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు బానోతు ప్రభాస్ నాయక్ అన్నారు. ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రభాస్ నాయక్ జన్మదిన వేడుకలను భాజపా నాయకులు ఘనంగా నిర్వహించారు. కురవి, చిన్నగూడూరు, నర్సింహులపేటలలో ఆయన జన్మదినోత్సవ వేడుకలకు భాజపా ముఖ్య నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని లాలితండకు చెందిన సుమారు 20 మంది వివిధ పార్టీల నుంచి ప్రభాస్ నాయక్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన నాయకులకు, బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రరావు పార్టీ కండువాగప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డోర్నకల్ లో బిజెపి పార్టీ బలోపేతానికి ప్రభాస్ నాయక్ ఎంతో కష్టపడి చేస్తున్నారని కొనియాడారు. పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభాస్ నాయక్‌ను అభినందించారు. అనంతరం ప్రభాస్ నాయక్ మాట్లాడుతూ డోర్నకల్‌లో బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపు నిచ్చారు. చాలా మంది బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు బిజెపిలో చేరడానికి రెడిగా వున్నారని, కానీ సమయం వచ్చినపుడు బిజెపిలో చేరడానికి చాలామంది సిద్ధంగా వున్నారన్నారు. రాజకీయ నాయకులకు భవిష్యత్ పై భరోసా బిజెపితోనే దక్కుతుందని అన్నారు. ప్రధాని మోడీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పెంటయ్య, చిన్న గూడూరు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బోయిని యాకన్న, డోర్నకల్ మండల అధ్యక్షుడు నగేష్, కురవి మండల అధ్యక్షుడు నాగరాజు, నర్సింహులపేట మండల ప్రధాన కార్యదర్శి మైదం సురేష్, బిజెపి నాయకులు గణేష్, దేవా, వాసు, రెడ్డి, వివిధ మండలాల బీజేవైఎం కార్యకర్తలు, బీజేవైఎం నాయకులు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

బైండ్ల కులస్తుల ముత్యాలమ్మ బోనాలు



నవతెలంగాణ-గార్ల

బైండ్ల కులస్థుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ముత్యాలమ్మ బోనాల పండుగ వేడుకలను బైండ్ల కులస్తుల సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపడుచులు, మహిళలు ప్రత్యేకంగా తయారు చేసిన తీర్థ ప్రసాదాలతో నెత్తిన బోనాలు పెట్టుకుని డప్పు చప్పుళ్లతో ప్రదర్శన గా వెళ్ళి గ్రామ శివార్లలో ఉన్న ముత్యాలమ్మ దేవాలయం అమ్మవారికి తీర్థ ప్రసాదాలు సమర్పించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పిల్లపాపలు, గ్రామ ప్రజలు సుఖసంతోషాలు, సిరి సంపదలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ముత్యాలమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బైండ్ల కుల పెద్దలు గంగుల చిన్న వెంకటేశ్వర్లు, గంగుల నరసయ్య, వల్లపుదాసు వెంకటేశ్వర్లు,జి. సురేష్, టి.వంశీ, కందుకూరి లక్ష్మణ్, జి.వెంకన్న, జి.భద్రయ్య మహిళలు, యువతి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

సీతంపేటలో బోనాల పండుగ...

మండలంలోని సీతంపేట గ్రామంలో ముత్యాలమ్మ బోనాల పండుగ వేడుకలను గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో ఉన్న ముత్యాలమ్మ దేవాలయం అమ్మవారికి తీర్థ ప్రసాదాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.లావణ్య, ఎంపిటీసి గుండెబోయిన నాగమణి,గ్రామ పెద్దలు ముత్యాలమ్మ పూరాతణ గుడి ధర్మకర్త శీలంశెట్టి చందర్ రావు, వెంకన్న, భద్రమ్మ, బుడిగ మురళి, సాయన్న, వెంకట రెడ్డి, వెంకటేశ్వర్లు, భద్రయ్య, ఎల్లయ్య, పి.శ్రీను, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కడుపు నొప్పితో గడ్డి మందు సేవించి మహిళ మృతి



నవతెలంగాణ-గార్ల

కడుపులో నొప్పి తాళ్ల లేక గడ్డి మందు సేవించి అవివాహిత మృతి చెందిన విషాద సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గుగులోత్ నీలా(35) అనే మహిళ గత కొంత కాలంగా కడుపులో నొప్పితో బాధపడుతూ అనేక హాస్పిటల్‌లో వైద్యం చేయించుకున్నప్పటికి కడుపులో నొప్పి తగ్గక పోవడంతో జీవితం మీద విరక్తి చెంది శనివారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డి మందు సేవించగా గమనించిన స్థానికులు కుటుంబ సభ్యుల సహకారంతో హుటాహుటిన స్థానిక సిహెచ్‌సి ఆస్పత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలుకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతురాలు నీలా కుమారుడు వెంకటేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

ధరలను తగ్గించకపోతే ప్రభుత్వాలకు పతనం తప్పదు

సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి



నవతెలంగాణ-మహబూబాబాద్

పెంచిన ధరలను తగ్గించకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పతనం తప్పదని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి హెచ్చరించారు. ఆదివారం కేంద్ర రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా పెంచిన అధిక ధరలను తగ్గించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు. ఒకటో తారీకు నుండి ఏడో తారీఖు వరకు నిరసన కార్యక్రమాలలో భాగంగా నున్న నారాయణ నగర్ కాలనీ మూడు శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సమ్మెట రాజమౌళి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాల పాలనలో ప్రజలు వాడుకునే ప్రతి నిత్యవసర వస్తువుల మీద ధరలు పెంచి పేద ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. 2014 బిజెపి అధికారంలోకి రాక ముందు గ్యాస్ ధర 400 రూపాయలు ఉన్న గ్యాస్ ధర ఇప్పుడు 1200 రూపాయలకు పెరిగిందన్నారు. 50 రూపాయలు ఉన్న పెట్రోల్ డీజిల్ ధరలు ఈ కాలంలో 110 రూపాయలకు పెరిగిందని గుర్తు చేశారు. పేదవాని నిత్యవసర వస్తువు ధరను పెంచి మళ్లీ దానిపై జీఎస్టి వసూలు చేయడం సిగ్గుచేటన్నారు. 9 సంవత్సరాల క్రితం 50 వేల కోట్ల రూపాయలతో ధనవంతుడిగా ప్రపంచంలో 638వ స్థానంలో ఉన్న గౌతమ్ అదానీ ఈ మతోన్మాద బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచ కుబేరుల సంఖ్యలో రెండో స్థానానికి ఎలా వచ్చాడు అని ప్రశ్నించారు. కరోనా సమయంలో అనేకమంది ఆహారం దొరక్క ఉపాధి లేక జీవనం విధానము అల్లా కొల్లలమైతే ఆ సమయంలో అదాని సంపద 10 రెట్లు ఎక్కువగా పెరిగింది ఎలా పెరిగిందని దుయ్యబట్టారు. కేంద్రంలో ఉన్నమోదీ ప్రభుత్వ పాలనలో పేదలను దోచి కార్పొరేట్ శక్తులకు పెడుతున్న. కేసీఆర్ ప్రభుత్వం ఒక్క మాట మాట్లాడకపోవడం మోదీ పాలనను సమర్ధించినట్లే అవుతుందన్నారు. వెంటనే అధిక ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు జంగ కళావతి, కుడకంటి అనిత, ఎస్కే రెహనా, అనూష అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు



నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ అసెంబ్లీ నియోజవర్గం నుండి ఏడవ సారి పోటీలో ఉంటున్న ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. ఆదివారం మరిపెడ మండలం, గిరిపురం గ్రామనికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీనీ వీడి.బిఆర్ఎస్ పార్టీలోకి భారిలో చేరారు. వారిని స్వాగతించి మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పారు. గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పివీఆర్ఎన్ శాస్త్రీ, గిరిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ 2వ వార్డు మెంబర్ సయ్యద్ ,జెరీన-యాక్షాలి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాక్షాలి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,సర్వర్, ఖలీల్, సుబహాన్, సలీం, నలీన్, నరేష్, సాయి, సుమారు పది కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి, బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బురహన్ పురం బిఆర్ఎస్ నాయకులు మచ్చా వెంకట నర్సయ్య, గిరిపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పట్ల మల్లయ్య,ఉపాధ్యక్షులు బాలాజీ,ఉప సర్పంచ్ భాషిపంగు సుమలత సురేష్,మండల బీసీ అనుబంధా సంఘాల నాయకులు పెద్దబోయిన కుమారస్వామి,వార్డు మెంబర్ అంజయ్య, బిఆర్ఎస్ నాయకులు బాదావత్ వెంకన్న, సమ్మయ్య, వెంకన్న, సత్యం, రెడ్యా, సాలయ్య, మైసయ్య, మహేష్, పాష, సాంబశివరావు, స్వామి, కరీమ్, సోషల్ మీడియా పట్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు సీట్లు ఇవ్వని పార్టీలను సమాధి చేస్తాం

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు



నవతెలంగాణ-మరిపెడ

రాష్ట్ర జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు సరైన విధంగా సీట్లు ఇవ్వకుంటే ఆపార్టీలను రాజకీయ సమాధి చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు హెచ్చరించారు. ఆదివారం మరిపెడ మున్సిపాలిటీలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ నిర్వహించిన బీసీ సింహ గర్జన సన్నాక సమావేశం నిర్వహించారు అనంతరం బీసీ గర్జన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుండగాని వేణు మాట్లాడుతూ 60 శాతం ఉన్న బీసీలకు 23 సీట్లు బిఆర్ఎస్ పార్టీ కేటాయించడం విడ్డూరం అన్నారు. ఐదు శాతం ఉన్న రెడ్లకు 40సీట్లు కేటాయించడం కెసిఆర్ దొల్లతనం బయటపడిందన్నారు. అరుశాతం ఉన్న వెలమలకు 11 సీట్లు కేటాయించడం దొర అహంకారం బయట పడిందన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలైన జనాభా దమాషా ప్రకారము బీసీలకు అత్యధిక సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు, హైదరాబాదులో సెప్టెంబర్ 10న తలపెట్టిన బీసీ సింహ గర్జనను విజయవంతం చేయాలని అన్ని కుల సంఘాలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల అధ్యక్షులు రాంపల్లి అబ్బయ్య మరిపెడ మండల గౌరవ సలహాదారులు డాక్టర్ బిఎస్ రాజు,మండల ఉపాధ్యక్షులు ఉప్పల రమేష్, మండల కార్యదర్శి కొత్త కొండ భరత్, నరసింహుల పేట మండల యూత్ అధ్యక్షులు చల్ల మల్ల పవన్, మరిపెడ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ సోమగాని సాయి, మరిపెడ మండలం సోషల్ మీడియా ఇంచార్జ్ కేసోజు సాయి, గుమ్మడల్లి లింగమూర్తి, పులుసు కుమార్, కాసబోయిన నాగార్జున, నాయిని వీరబాబు, జక్కుల అశోక్, అలువాల విష్ణు, రామచంద్రయ్య, తాడూరు రమేష్, ఏదులాపురం ప్రవీణ్, వెంకటేష్, దిలీప్, ఉదయ్, బిసి సంఘం యువ నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన దళితులందరికీ దళిత బంధు వర్తింప చేయాలి

కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కృష్ణ





నవతెలంగాణ-నెల్లికుదురు

అర్హులైన పేద దళితులందరికీ దళిత బంధు వర్తింప చేయాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కత్తుల కృష్ణ, ఆ పార్టీ వార్డు సభ్యుడు కత్తుల ఏకాంతం టిడిపి జిల్లా నాయకుడు కడారి ఐలయ్య బిజెపి నాయకుడు రాచయాకిరెడ్డి అన్నారు. మండలంలోని రావిరాల గ్రామంలో దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని వాటర్ ట్యాంక్ ఎక్కి ఆదివారం నిరసన చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత బంధు దళితుల అభివృద్ధి కోసమే ప్రభుత్వం ప్రవేశపెట్టిందని పార్టీ నాయకుల కోసం కాదని గ్రామంలోని పేద దళితులను గుర్తించి వారికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కానీ ఈ ప్రభుత్వ నాయకులు వారి పార్టీ వారిని గుర్తించడం సరైనది కాదన్నారు. గ్రామంలో గుంట భూమిలేని నిరుపేదలు ఉండటానికి ఇల్లులేని నిరుపేద దళితులు ఉన్నారన్నారు. నిరుపేద దళితులందరికీ న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజాప్రతినిధులను కోరి వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. రావిరాల గ్రామంలో దళితులు వాటర్ ట్యాంక్ ఎక్కి పరిస్థితి ఉధృతంగా మారడంతో పోలీసులు సమాచారం తెలుసుకొని అక్కడికి చేరుకొని వారి సమస్యను అడిగి తెలుసుకుని ఇరువర్గాలను శాంతింప చేశారు. మెరుగు మనమ్మ, పబ్బ వెంకన్న, గాజుల భద్రమ్మ, శ్రీకాంత్ రావిరాల గ్రామ సర్పంచ్ ఉబ్బని అనిల్‌ను వివరణ కోరగా దళిత బంధు పేదల కోసమే ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అందుకోసం పేదలందరికీ న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామన్నారు. కానీ ఇతర రాజకీయ పార్టీలు వారి రాజకీయ పబ్బం గడపడం కోసమే ఈ కుట్రలు చేసి లొల్లి చేస్తున్నారన్నారు. వీరి వల్ల అసలు పేద దళితులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. మేము కొంతమంది కూర్చుని పేదలకే న్యాయం జరిగే విధంగా కృషి చేస్తున్నామన్నారు. అవసరమైతే మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దృష్టికి తీసుకెళ్లి అదనంగా కొన్ని తీసుకొచ్చి పేదలందరిని ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీరామ్ సత్యనారాయణ, వార్డు సభ్యులు, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

సామాన్య ప్రజలను మరిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం



నవతెలంగాణ-నరసింహులపేట

సామాన్య పేద మధ్యతరగతి ప్రజలను మరిచి కార్యకర్తలకు సంక్షేమ పథకాలు అనడం అవివేకమని పేద మధ్యతరగతి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పడమటి గూడెం గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు జక్కుల ఉప్పలయ్య యాదవ్ అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి సమీక్ష గ్రామంలోని రామన్న ఇంటి వద్ద జరిగిన సమావేశంలో ఉప్పలయ్య మాట్లాడుతూ గ్రామాలలో సైతం బిఆర్ఎస్ పార్టీ ఆగడాలు మితిమీరి పోయాయని సీనియర్ ఎమ్మెల్యే అని చెప్పుకుంటున్న రెడ్య నాయక్ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అనడం ఏమిటని వారు ప్రశ్నించారు. గ్రామాలలో అధికార పార్టీ వర్గాలుగా విడిపోయి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు. కొంతమంది పడమటి గూడెం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలకు ఏ పథకం ఇవ్వమని మీరు కాంగ్రెస్ పార్టీ కాబట్టి కుదరదు అనడం సిగ్గుచేటని అదేవిధంగా కాంగ్రెస్ నాయకుల వద్ద ఎలాంటి పన్నులు వసూలు చేయవద్దని పథకాలు ఇచ్చిన వారి వద్ద మాత్రమే ఓట్లు అడగాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. పడమటి గూడెం గ్రామంలో బిసి బంధు, ఇండ్ల విషయంలో అధికార పార్టీ నాయకులకు మాత్రమే వారి పేర్లు మాత్రమే వచ్చాయని నిరుపేదలను మరిచారని వారు తెలిపారు. వికలాంగులకు బీసీ సంక్షేమ పథకం లక్ష రూపాయలు లబ్ధిచేకూరలేదని, ఇండ్లు పూర్తిస్థాయిలో నిర్మాణం చేసిన గతంలో కట్టుకున్న వారికి కూడా లిస్టులో పేరు రావడం ఏంటి అని వారన్నారు. గ్రామంలో వర్గాలతో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని అధికార పార్టీ నాయకులు ఇష్టాను రీతిగా వ్యవహరిస్తున్నారని ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని పేద మధ్యతరగతి ప్రజలను మోసం చేసిన ఏ ప్రభుత్వం చరిత్రలో నిలిచిన దాఖలు లేవని సరైన సమయంలో ఓటర్లు స్పందించాలని వారు కోరారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని వచ్చిన వెంటనే పార్టీలకు అతీతంగా పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ కాంటెస్టెడ్ ఎంపీటీసీ మహిపాల్ రెడ్డి,వార్డుసభ్యులు ప్రతాపరెడ్డి, సతీష్ రెడ్డి, బీసీసెల్ అధ్యక్షులు చిర్ర ఉపేందర్ గౌడ్, గ్రామసహాయ కార్యదర్శి దసరోజు కనకాచారి, గ్రామ ఉపాధ్యక్షులు ఆరునుర్ల రాములు పార్టీ ఆర్గనైజింగ్ ఇంచార్జ్ సతీష్ గౌడ్ చిర్ర రాములు పాల్గొన్నారు.

నేడు ప్రజా సమస్యలపై సీపీఎం అధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ-గార్ల

అర్హులైన వారందరికీ దళిత బంధు, గృహలక్ష్మి, బిసి రుణాలు, రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఎం అధ్వర్యంలో నేడు తహశీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీపీఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా అధిక ధరలను నియంత్రించాలని, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, అర్హులైన వారందరికీ దళిత బంధు, బిసి బంధు ఇవ్వాలని, గృహలక్ష్మి క్రింద ఇండ్లు మంజూరు చేయాలని,రేషన్ కార్డులు జారీ చేయాలని తదితర సమస్యలపై ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్ నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న ధర్నా ర్యాలీలో ప్రజలు, దరఖాస్తు దారులు, సీపీఎం అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వల్మిడి ఆలయ ఉత్సవాలకు తరలిరావాలి

సర్పంచ్ కేతిరెడ్డి దీపిక సోమనరసింహా రెడ్డి



నవతెలంగాణ-పెద్దవంగర

జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నేడు జరిగే ఉత్సవాలకు గ్రామం నుండి భక్తులు, ప్రజలు పెద్దఎత్తున తరలి రావాలని బొమ్మకల్లు సర్పంచ్ కేతిరెడ్డి దీపిక సోమనరసింహా రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి పసులేటి వెంకట్రామయ్య అన్నారు. ఆదివారం గ్రామ పార్టీ అధ్యక్షుడు రెడ్డబోయిన గంగాధర్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలో వల్మిడి దేవస్థానం విగ్రహ ప్రతిష్టాపన కరపత్రాలను ఆవిష్కరించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ బొట్టు పెట్టి, వల్మిడి ఆలయ ఉత్సవాలకు రావాలని ప్రజలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం రూపురేఖలు మార్చిన ఘనత మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకే దక్కుతుందన్నారు. ఆలయ ప్రారంభోత్సవానికి గ్రామం నుండి భక్తులు భారీఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు ఎరసాని రామ్మూర్తి యాదవ్, ఉపసర్పంచ్ గిరగాని ఐలయ్య, నాయకులు గిరగాని రవి, పొడిశెట్టి సమ్మయ్య, దంతాలపల్లి సాయిలు, ఉడుగుల సోమన్న, పొడ్డిశెట్టి సైదులు, మామిడాల వెంకటయ్య శ్రీనాథ్ రెడ్డి, వెంకన్న, సైదులు, సీఏలు రెడ్డబోయిన మంజుల, బీసు మమత, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి

తహశీల్దార్ వీరగంటి మహేందర్

నవతెలంగాణ-పెద్దవంగర

అర్హులైన యువతి యువకులు ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ వీరగంటి మహేందర్ అన్నారు. రెండో ఓటరు జాబితా సవరణలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని పెద్దవంగర, వడ్డెకొత్తపల్లి, అవుతాపురం, ఉప్పెరగూడెం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. ఓటర్ల జాబితా కార్యక్రమాన్ని తనిఖీ చేసి, బీఎల్ఓ లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. మండలంలో పీడబ్ల్యుడీ ఓటరు జాబితా వివరాలను సేకరించాలన్నారు. పొరపాటున ఎవరినైనా తొలగించి ఉంటే వారిని వెంటనే తిరిగి నమోదు అయ్యేలా చూడాలన్నారు. పకడ్బందీగా ఓటర్ల జాబితాను రూపొందించాలని, జాబితాలో ఓటరు తొలగింపులు, చేర్పులకు సంబంధించిన నిబంధనలను విధిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో బీఎల్ఓలు కుమారస్వామి, ఆకారపు మహేష్, ఎడవెల్లి మంజూల, ఏదునూరి సంతోష్, పరుశరాములు, రవి, పాషా తదితరులు పాల్గొన్నారు.

శంఖారావంకు తరలిన పద్మశాలీలు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల పద్మశాలి సంఘ అధ్యక్షుడు సామల నర్సయ్య ఆధ్వర్యంలో కేసముద్రం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్‌నుండి హైదరాబాదులో జరిగే పద్మశాలి శంఖారావ సభకు పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు సామల నర్సయ్య మాట్లాడుతూ పద్మశాలి సమాజ సంక్షేమం, రాజ్యాధికార వాటా సాధన లక్ష్యంగా పద్మశాలీల ఐక్యతను చాటేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి మామిడాల శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు చలమల్ల కిరణ్, బోపా మండల అధ్యక్షుడు సామల నర్సయ్య, మండల ఉపాధ్యక్షుడు సామల రమేష్,సామల పెద్ద నర్సయ్య, అందె సాంబయ్య, కుసుమ సాంబమూర్తి, సామల లక్ష్మీనారాయణ, బొద్దుల శ్రీరంగం,గుండు శ్రీను, బత్తుల వీరన్న, మాద కొమరయ్య, సామల శ్రీధర్,కటకం శంకర్ లింగం,పాము కృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన లక్ష్మీనరసింహస్వామి సేవా సమితి సభ్యులు

నవతెలంగాణ-నరసింహులపేట

నర్సింహులపేట శ్రీ యోగా లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులకు కోటి 20 లక్షలు కృషి చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహస్వామి సేవా సమితి అధ్యక్షుడు గౌతమ్ రెడ్డి, మాజీమండల అధ్యక్షుడు బండి రమేష్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బొల్లం రమేష్, యోగానంద లక్ష్మీనరసింహస్వామి కమిటీ సభ్యులు శేషు, ప్రభాకర్, ప్రేమ్, రాజు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జగదీశ్వర్, వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



నవతెలంగాణ-కొత్తగూడ

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని వన ప్రేమి జన ప్రేమి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య అన్నారు. ఆదివారం మండలంలోని దుర్గారం గ్రామంలో సుమారు 3000 మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను విరివిగా నాటి అడవులను సంరక్షించినట్లయితే భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను, మంచి పర్యావరణాన్ని అందించగలుగుతామన్నారు. మొక్కలను పెంచడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని, ప్లాస్టిక్ రహిత పర్యావరణం కోసం పాటుపడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సనప నరేష్, పంచాయతీ కార్యదర్శి మల్లెల కళ్యాణి, ఫీల్డ్ అసిస్టెంట్ ఉపేందర్, గట్టి సమ్మయ్య, భాస్కర్, జంపయ్య, పవన్ కళ్యాణ్, బెనర్జీ, కల్తి నరేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలు కుటుంబానికి ఎమ్మెల్యే రెడ్యా పరామర్శ



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం నీలికుర్తి శివారు పర్కజాల తండాలో ఆదివారం ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పర్యటించారు. ఇటీవల మృతి చెందిన బానోతు సత్తి చిత్రపటానికి పూలమాల వేసి ఆమె ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంట నీలికుర్తి సర్పంచ్ గుడిపూడి శ్రీనివాసరావు, సైదులు పాల్గొన్నారు.

మహబూబాబాద్‌లో 30 పోలీస్ యాక్ట్ అమలు : ఎస్పీ

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజల శాంతికి భంగం కలుగకుండా, జిల్లాలో ప్రశాంత వాతావరణం కొనసాగించడానికి పోలీస్ యాక్ట్ నిబంధనలను అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ గుండేటి చంద్రమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, ఊరేగింపులు, బహిరంగ సభలు, ప్రజలు గుమికూడే కార్యక్రమాలను చేపట్టాలంటే ముందస్తుగా డీఎస్పీ పొందాలన్నారు.ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షకు అర్హులు అవుతారని తెలిపారు.

కోతుల మూలంగా మహిళ మృతి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ చెందిన ఎండి ఖలీద్ పాషా కథనం ప్రకారం ఆదివారం పట్టణంలోని వెంకటేశ్వర బజార్‌లో ఉంటున్న సబిరా అనే మహిళ ఉదయం నిద్ర లేవగానే ఇంటి ముందు ఉన్న వాకిలి శుభ్రం చేయడం కోసం చీపిరితో ఊడుస్తుండగా ఇంటిపై ఉన్న కోతుల గుంపు ఇంటిలోకి వచ్చే విద్యుత్తు సర్వీస్ తీగలను పట్టుకొని వేలాడాయి సర్వీస్ వేరు ఇంటి మీద ఉన్న సిమెంటు దిమ్మకు కట్టి ఉంది. కోతులు గట్టిగా ఊపడంతో తీగతో సహా దిమ్మె ఊడి కింద ఉన్న సవేరా మీద పడింది. దాంతో సవేరా వెనకకు పడిపోయి తీవ్రగాయాలు అయ్యాయి. ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చంద్రశేఖర్ పరిశీలించి చనిపోయినట్లు ప్రకటించారు. దీంతో సబీరా కుటుంబం తీవ్ర విశాలలో మునిగిపోయింది.

జబ్బర్ మృతి... కంట తడిపెట్టిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు



ములుగు మండలం జగ్గన్న పేట గ్రామానికి చెందిన ఎమ్మెల్యే సీతక్క వ్యక్తిగత సహాయకుడు కొట్టెం వెంకట్ నారాయణ (జబ్బార్) శనివారం రాత్రి బైక్ ప్రమాదంలో మరణించాడు. బాధిత కుటుంబాన్ని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క పరామర్శించి ఆయన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. జబ్బర్ మృతి తట్టుకోలేక ఎమ్మెల్యే సీతక్క కంటతడి పెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10 ఏండ్లుగా తనకు వెన్నంటి ఉంటూ వ్యక్తిగత సహాయకుడిగా పని చేసి అకాల మరణం పొందడం పట్ల కన్నీరుమున్నీరయ్యారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటని అన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

విష జ్వరంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని చెరుపల్లి గ్రామానికి చెందిన అన్నెబోయిన నరేష్ (36) విష జ్వరంతో ఆదివారం ఉదయం మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... చెరుపల్లి(కొత్తపేట)కి చెందిన అన్నెబోయిన నరేష్ 15 రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. స్థానికంగా వైద్యం చేయించినా జ్వరం తగ్గకపోవడంతో మూడు రోజుల కిందట భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ మూడు రోజులుగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతిచెందాడు.



మహాదేవపూర్ మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

భారీ వర్షంలోనూ నిరాహార దీక్ష
నేడు మండల బంద్

నవతెలంగాణ-మహాదేవపూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పాత తాలూకా మహాదేవపూర్ మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కాటారం రెవెన్యూ డివిజన్‌ను వ్యతిరేకిస్తూ తొమ్మిది రోజులుగా స్థానికత తహసీల్దార్, జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలతోపాటు మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద మండల ప్రజలు రిలే నిరాహార దీక్షలు చేపట్టిన విషయం విధితమే. నేడు(సోమవారం) మండల బంద్‌కు సాధన కమిటీ పిలుపునిచ్చింది. కాగా ఆదివారం మండల కేంద్రంలో కురిసిన భారీ వర్షానికి సైతం లెక్కచేయకుండా కుల సంఘాల నాయకులు, రెవెన్యూ డివిజన్ సాధన సమితి అభ్యర్థులు ఏర్పాటుచేసిన రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. నేడు మండలానికి సంబంధించిన గ్రామాల్లో వ్యాపార, దుకాణ సముదాయాలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ డిగ్రీ కళాశాల తో పాటు ఇతర వ్యాపార కార్యకలాపాలను ఆపివేసి బంద్‌కు సహకరించాలని సాధన సమితి కోరింది. పలు దుకాణ సముదాయాల వారు స్వచ్ఛందంగా తమ వ్యాపారాల బంద్ పాటిస్తామని ముందుకు వచ్చాయి. ప్రతి ఒక్కరు మండల బంద్ విజయవంతం చేసి మండల రెవెన్యూ డివిజన్ సాధనలో సహాయ సహకారాలు అందించాలని సాధన సమితి నాయకులు కోరారు. కోఆర్డినేటర్‌లు, సురేష్, గడ్డం స్వామి, ధర్మయ్య, యూనియన్ అధ్యక్షుడు అక్రమ్ శంకర్రావు, ఐత రాజిరెడ్డి, సయ్యద్, గులాం, ప్రవీణ్, శ్రీకాంత్, రవితేజ తోపాటు పలువురు పాల్గొన్నారు.

ఐదవ రోజుకు చేరిన రేలే నిరాహార దీక్షలు

మహాదేవపూర్ మండల కేంద్రంలో వివిధ కుల సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం ఐదో రోజు కొనసాగాయి. రెవెన్యూ డివిజన్ సాధన ధ్యేయమని పలువురు పేర్కొన్నారు కోఆర్డినేటర్ బెల్లంపల్లి సురేష్, కో కన్వీనర్లు గడ్డం స్వామి చెన్నూరి వెంకటయ్య, నల్ల బుగ ధర్మయ్య, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎండి అక్రమ్, కోరిపల్లి శంకర్రావు సీనియర్ రిపోర్టర్ అయితే రాజిరెడ్డి, సయ్యద్ గులాం బెల్లంపల్లి ప్రవీణ్, కొలుగూరి శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి మంథని రవితేజ, తదితరులు పాల్గొన్నారు



ఆదమరిస్తే అంతే...!

మరమ్మతుకు నోచుకోని బొగ్గులవాగు బ్రిడ్జి ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని నాగులమ్మ సమీపంలోని బొగ్గులవాగు బ్రిడ్జి, కొయ్యూర్ గ్రామ పరిధిలోని కల్వర్టులు ప్రమాదకరంగా మారాయి. మంథని నుంచి కాటారం ప్రధాన రహదారి కావడం, నిత్యం వేలాది వాహనాలు, ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే బ్రిడ్జి, కల్వర్టు ప్రమాదకరంగా మారడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. కల్వర్టుపై సీసీ రోడ్డు పూర్తిగా కుంగిపోయి,పగుళ్ల ఏర్పడి భారీ గుంతలు ఏర్పడ్డాయి. బొగ్గులవాగుపై ఉన్న బ్రిడ్జిని గతంలో లారీలు ఢీకొట్టడంతో సైడ్ వాల్ ఒకవైపు సగానికిపైగా కూలిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా భారీ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే బ్రిడ్జి వద్ద వారానికో ప్రమాదం జరగడం పరిపాటిగా మారింది. బ్రిడ్జి,కల్వర్టులు ప్రమాదకరంగా మారడంతో ప్రయాణికులు ఎప్పుడు ఏం జరుగుతుందోని భయాందోళనకు గురవుతున్నారు. కల్వర్టు, బ్రిడ్జి ప్రమాదకరంగా ఉన్నాయని మరమ్మతులు చేయించాలని స్థానిక ప్రజలు ఆర్‌అండ్‌బీ అధికారులు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించికోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధించిన ఉన్నతాధికారులు పట్టించుకోని బ్రిడ్జీ, కల్వర్టులకు మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.



అర్హులందరికి ఓటు హక్కు కల్పించాలి

ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ -ఏటూరునాగారం ఐటీడీఏ

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలు 45,48,49,50,51లో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు సెంటర్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి మాట్లాడారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాబోయే ఎన్నికలలో ఓటరు జాబితా పకడ్బందీగా ఉండేలా చూడాలని, ఓటరు జాబితాలో మరణించిన వ్యక్తుల వివరాలు, గ్రామం వదిలి ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగించే సమయంలో ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించాలని అన్నారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 19 లోపు తెలియజేయాలని, అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా ఇంటింటికి తిరిగి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏటూర్‌నాగారం తహసీల్దార్ సంధ్యారాణి, డీటీ నితీష్, ఎలక్షన్ సెల్ డీటీ విజయ్‌కుమార్, బీఎల్ఓ సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదు చేసుకోవాలి : మంథని ఆర్డీఓ

నవతెలంగాణ-మల్హర్‌రావు

పల్లెల్లో 18 సంవత్సరాలు దాటిన యువత ఓటర్‌గా నమోదు చేసుకోవాలని మంథని ఆర్డీఓ హనుమాన్‌నాయక్ సూచించారు. ఆదివారం మండలంలోని వళ్లెంకుంట, కొయ్యూర్ బీఎల్ఓ బూత్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆర్డీఓ మాట్లాడారు. మండలంలోని 22 పోలింగ్ స్టేషన్ల బూత్ లెవల్ అధికారులు పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచారని అన్నారు. అందులో పేర్లు లేని, చనిపోయిన,డబుల్ ఉన్న,నకిలీ, తప్పిదం ఉన్న వాటిని సవరణ చేసుకోవాలని సూచించారు. 1.10.2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువత నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అన్ని కేంద్రాల్లోని బీఎల్ఓలు అందుబాటులో ఉంటారన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో ఇప్పటికి మొత్తం 20,425 ఓటర్లు ఉండగా ఇందులో స్త్రీలు 10,252, పురుషులు 10,173 ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ సరితా, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలి

జాయింట్ కలెక్టర్ డిఎస్ వెంకన్న, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి

నవతెలంగాణ -తాడ్వాయి

అర్హులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ములుగు జాయింట్ కలెక్టర్ డీఎస్ వెంకన్న, ఆర్డీఓ కె సత్యపాల్ రెడ్డి సూచించారు. స్పెషల్ క్యాంపెయింగ్‌లో భాగంగా మండలంలోని కాటాపూర్, రంగాపురం, బీరెల్లి, అంకంపల్లి, తాడ్వాయి, కామారం పోలింగ్ స్టేషన్లను, ఓటు హక్కు నమోదు కార్యక్రమాలను ఆదివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండి ఇప్పటికీ ఓటర్‌గా నమోదు కాని వారిని గుర్తించి ఓటు హక్కు కల్పించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. వారి వెంట సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఓటర్ నమోదు జాబితా పారదర్శకంగా ఉండాలి

అదనపు కలెక్టర్ డీఎస్ వెంకన్న

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఓటర్ నమోదు జాబితా పారదర్శకంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ డీఎస్ వెంకన్న అన్నారు. ఆదివారం మండలంలోని పలు పోలింగ్ బూత్ కేంద్రాలను, బూత్ లెవెల్ అధికారుల పనితీరును తహసీల్దార్ అల్లం రాజకుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. పస్రా గ్రామంలోని పోలింగ్ బూత్ 69,75లో బూతు లెవల్ అధికారుల పనితీరును చూసి అభినందించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కును కలిగి ఉండాలని, అందుకు బూత్ లెవల్ అధికారులు సర్వే ద్వారా వారిని గుర్తించి ఓటరుగా చేర్పించాలని అన్నారు. పలువురు రెవెన్యూ అధికారులతో పాటు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన తహసీల్దార్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రం-174, 80ని తహసీల్దార్ లక్ష్మీరాజయ్య ఆదివారం సందర్శించారు. ఓటర్ నమోదు కార్యక్రమం రెండు రోజులు స్పెషల్‌గా ఉన్నందున నూతనంగా ఓటర్ నమోదు చేసుకునే వారికి అవగాహన కల్పించి నమోదు కార్యక్రమాన్ని విజంతం చేయాలని పోలింగ్ బూత్ లెవెల్ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట కార్యాలయ సూపరింటెండెంట్ సౌభాగ్య ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలను ఆర్డీఓ పరిశీలన

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

మండల కేంద్రంతో పాటు ఇస్సిపేట గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డీఓ రమాదేవి ఆదివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై బీఎల్ఓలు, అధికారులకు పలు సూచనలు చేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా ఓటరు జాబితాలో ఇంటి నెంబర్ ఉండేలా చూడాలని అన్నారు. మృతి చెందిన వారి పేర్లను తొలగించి పారదర్శకంగా జాబితా రూపొందించాలని సూచించారు. ఆమె వెంట తహసీల్దార్ సునీత, ఆర్ఐ సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి ఇతర పార్టీల నుండి భారీగా చేరికల పరంపర కొనసాగుతోంది. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీజేపీ, బీఆర్ఎస్, బీఎస్పీ నుండి సుమారు 200మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర సత్తన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించు కుంటామని, అందుకు అహర్నిశలు పని చేస్తామని పార్టీలో చేరిన ఆయా గ్రామాల నాయకులు తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని, అందుకు కార్యకర్తలు సైనికు ల్లా పనిచేయాలని గండ్ర సత్యనారాయణరావు సూచించారు. బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ళ పాలనలో రాష్ట్రంలో పేదలు బతకలేని పరిస్థితి నెలకొంద న్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపునకు యువత కృషి చేయాలని అన్నారు. త్వరలోనే అన్ని గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ఉంటాయని గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన, చేరబోతున్న నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, కుటుంబ సభ్యుడిలా ఉంటానని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. భూపాలపల్లి మున్సి పాలిటీ పరిధి కాశీంపల్లి నుండి ముత్యాల శ్యామ్ గౌడ్(బీజేపి జిల్లా అధికార ప్రతినిధి), సూర మహిపాల్(బీజేపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి), కొడారి రాజు(బిజేవైయం జిల్లా కార్యదర్శి), సల్ల అనిల్ (బీజేపి 57వ బూత్ అధ్యక్షుడు), కోసరి రాజు(బీజేపీ యువ ప్రముఖ్), పులి సంతోష్(బీజేపీ 58వ బూత్ కార్యదర్శి), కోడారి తిరుపతి(బీజేపి 58వ బూత్ ఉపాధ్యక్షులు) పులి శ్రీనివాస్, దుర్గం మల్లయ్య, బోర్ల కుంట సోమయ్య, కట్కోజుల నరేందర్, సల్ల భూమయ్య పోనగంటి నరేష్, గొలుసుల శివ శంకర్, రేశవేని సమ్మయ్య, కట్ల బ్రహ్మం, కోడారి రాజయ్య లతో పాటుమొగుళ్ళపల్లి మండలం మొట్లపల్లి గ్రామం రాచపల్లి పవన్ కళ్యాణ్, పురుషోత్తం సాగర్, అల్లకొండ క్రాంతి, అల్లకొండ విజయ్ కుమార్, పోతుగంటి శ్రీశాంత్, ఎర్ల రామకష్ణ, కుక్కమూడి అఖిల్, కాలస వంశీ, జన్నే సందీప్, వడ్డేపల్లి దేవేందర్, అల్లకొండ సుమన్ లతో పాటు సుమారు మరో 50మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.



జిల్లా కాంగ్రెస్ పార్టీలో...
మహాదేవపూర్ మండలానికి పెద్ద పీట

నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి జయశంకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో మహాదేవపూర్ మండలానికి జిల్లా కమిటీలో పెద్దపేట వేశారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి, జిల్లా కార్యవర్గంను నియమించారు. ఇందులో మహాదేవపూర్ మండలం నుండి ఇద్దరు అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, జెడ్పీటీసీ భర్త గుడాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా నియామకమయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మహదేవపూర్, కాళేశ్వరం గ్రామానికి చెందిన కామెడీ శ్రీనివాసరెడ్డి, మహాదేవపూర్‌కు చెందిన జిల్లా కార్యదర్శిగా ఎంపీటీసీ ఆకుతోట సుధాకం, జిల్లా కార్యవర్గ సభ్యులుగా సూరారం గ్రామానికి చెందిన తులసి మహేష్‌కు అవకాశం లభించింది. ఈ సందర్భంగా మంచినీళ్ల దుర్గయ్య ఆకుతోట సుధాకర్ మాట్లాడుతూ... తమకు రెండోసారి కూడా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డి శ్రీధర్ బాబు, ప్రకాష్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. గుడాల శ్రీనివాస్, కామెడీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పార్టీ గెలుపు కోసం కష్టపడి వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్, శ్రీధర్‌బాబు గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన తులసి మహేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. తమకుఅవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

సింగరేణి ఆర్థికస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

ఈనెల 4న జీఎం కార్యాలయం ముందు ధర్నాను విజయవంతం చేయాలి
సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి



సింగరేణి ఆర్థిక స్థితిగతులపై కార్మికుల్లో అనేక అనుమానాలు ఉన్నాయని యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాజ్‌కుమార్ మాట్లాడారు. గతంలో ఏఐటీయూసీ పోరాటం వల్లే 11వ వేజ్ బోర్డ్ సాధ్యమైందని, ఆగస్టు 14న వేజ్ బోర్డుపై సింగరేణి వ్యాప్తంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యాజమాన్యానికి మెమోరండం ఇచ్చినట్టుమ తెలిపారు. సింగరేణిలో పోరాటాల ద్వారానే కోల్ ఇండియా కంటే ముందే సింగరేణిలో ఒకేసారి ఏరియర్స్ సాధించినట్టు చెప్పారు. కోల్ ఇండియాలో రెండు నుంచి మూడు వాయిదాలుగా వేజ్ బోర్డు ఏరియర్స్ ఇచ్చారని, కానీ 11వ వేజ్ బోర్డు ఏరియర్స్ మాత్రం 3 సెప్టెంబర్ 2023న జీతాలతోపాటు ఇస్తున్నట్లు ప్రకటించారన్నారు. సింగరేణి యాజమాన్యం మాత్రం తేదీని కూడా ప్రకటించట్లేదని వాపోయారు. యాజమాన్యానికి టీబీజీకేఎస్ వొత్తాసుపలకడం విచారకరమని అన్నారు. కార్మికులకు ఏరియర్స్, లాభాల్లో 35 శాతం వాటా ఒకేసారి ఇస్తే లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈనెల 4న జరిగే పోరాటంలో కార్మికులంతా కలిసి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి గంగసరపు శ్రీనివాస్, బ్రాంచ్ కమిటీ మెంబర్స్ పి శ్రీనివాస్, సీహెచ్ కృష్ణమూర్తి, తాళ్ల పోషం, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ బి కొమురయ్య, పి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను గుర్తించని పార్టీలపై సమరభేరీ మోగిద్దాం

ముదిరాజ్ మహాసభ అధ్యక్ష, కార్యదర్శులు బొల్లు దేవేందర్, చిటమట రఘు

నవతెలంగాణ - ములుగు



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అధికార బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన 115మంది అభ్యర్థుల జాబితాలో ఒక్క ముదిరాజ్‌ను అభ్యర్థిగా ప్రకటించకపోవడం ముదిరాజ్‌లను అవమానించడమేనని, ముదిరాజ్‌లను గుర్తించని పార్టీలపై సమరభేరీ మోగిద్దామని ముదిరాజ్ మహాసభ ములుగు జిల్లా అధ్యక్షుడు బొల్లు దేవేందర్, మదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇన్‌చార్జి చిటమట రఘు అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ముదిరాజులను రాజకీయ పార్టీలు, నాయకులు పార్టీల జెండాలను మోయడానికే ఉపయోగించుకుంటున్నారని మండిపడ్డారు. చట్ట సభలకు పంపితే జనాభా ప్రాతిపదికన ఓట్లు అడుగుతారనే ఉద్దేశంతో కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటున్నారని అన్నారు. ఇతర రాజకీయ పార్టీలా వారు ముదిరాజ్‌లకు అసెంబ్లీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాజకీయంగా ఎదుర్కొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు శానబాయిన వేంకట మల్లయ్య, జిల్లా ముదిరాజ్ నాయకులు ఎర్ల వెంకన్న, జిల్లా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు పిట్టల వెంకటస్వామి, రెడ్డి నరసయ్య, మత్య పారిశ్రామిక సహకార సంఘం ములుగు అధ్యక్షుడు సాదు రఘు, మత్య సొసైటీ పారిశ్రామిక సహకార సంఘం లక్నవరం అధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, ముదిరాజ్ మహాసభ వెంకటాపూర్ మండల అధ్యక్షులు, లక్ష్మీదేవిపేట్ మత్య సొసైటీ అధ్యక్షుడు సాదు శంకర్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

అసంతృప్తితో అధికార పార్టీ సర్పంచులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని అధికార పార్టీ సర్పంచులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మండలవ్యాప్తంగా 18 గ్రామ పంచాయతీలు ఉండగా, వాటిలో 10 గ్రామ పంచాయతీల్లో అధికార పార్టీ సర్పంచులు కొనసాగుతున్నారు. వారిలో బుస్సాపూర్, మచ్చాపూర్ చల్వాయి, లక్నవరం, రాంనగర్ బాలాజీనగర్ పాపయ్యపల్లి, లక్ష్మీపురం, కర్లపల్లి, ముత్తాపూర్ పంచాయతీల్లో అధికార బీఆర్ఎస్ సర్పంచులు కొనసాగుతున్నారు. పలు సందర్భాల్లో, కార్యక్రమాల్లో, సమావేశాల్లో సర్పంచులకు ప్రాధాన్యత దక్కడం లేదని వీరు ఆరోపిస్తున్నారు. ఉన్నత క్యాడర్ నాయకులు తమకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని పేర్కొంటునానరు. పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు కూడా సమాచారం ఇవ్వని పరిస్థితి నెలకొందని వాపోతునానరు. అప్పులు తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని, పార్టీ క్యాడర్‌ను గ్రామాల్లో పటిష్టంగా ఉంచుతున్న తాము ఆదరణకు నోచుకోలేకపోతున్నామని చెబుతున్నారు. పరిస్థితులు ఇలానే కొనసాగితే ఎమ్మెల్యే ఎన్నికల్లో ఇబ్బందులు తప్పవని పలువురు సర్పంచ్ లు తెలుపుతున్నారు. ఇప్పటికైనా పార్టీ జిల్లా ఇన్‌చార్జి జోక్యం చేసుకొని అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి పరిస్థితి ని చక్కదిద్దాలని కోరుతున్నారు.



అసంతృప్తి ఉన్న మాట వాస్తవమే...

బీఆర్ఎస్ సర్పంచుల్లో అసంతృప్తి ఉన్న మాట వాస్తవమే. ఈ విషయాన్ని అధిష్టానం ముందు ఎన్నో సార్లు విన్నవించినా దిద్దుబాటు చర్యలు చేపట్టలేదు. పెద్ద నాయకుల ఒంటెద్దు పోకడల వల్లే ఈ పరిస్థి తులు తలెత్తుతున్నాయి. ఫోరమ్ సమావేశాల్లో పలు మార్లు సర్పంచులు వారికి జరిగిన అవమానాలను విన్నవించారు. పరిస్థితులు ఇంకా తీవ్రం కాకముందే ఉన్నత నాయకులు జోక్యం చేసుకొని చర్చలు సంప్ర దింపుల ద్వారా సమస్యను పరిష్కరించాలి.

-రాంనగర్ సర్పంచ్ భూక్య మోహన్. మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు

గుడుంబా విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేస్తూ విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పస్రా ఎస్ఐ ఎస్‌కే మస్తాన్ ఆదివారం తెలిపారు. మొద్దులగూడెం గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టారు. గ్రామానికి చెందిన భూక్య రాజేశ్వరి, భానోత్ జీవన్ ఇద్దరు గుడుంబా విక్రయిస్తుండగా పట్టుకొని గుడుంబాని స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. ఎవరైనా గుడుంబా తయారు చేసినా... విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మండల కేంద్రంలో 'నా మట్టి-నా దేశం'

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆజాద్ కా అమృత మహోత్సవంలో భాగంగా ఆదివారం మండలంలోని ప్రతి గ్రామంలో 'నా మట్టి-నా దేశం' నినాదంతో కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు మద్దినేని తేజ రాజు పాల్గొని మట్టిని సేకరించారు. ముఖ్య అతిథిగా ములుగు అసెంబ్లీ కన్వీనర్ బలరాం హాజరై మాట్లాడారు. ఢిల్లీలో అమృత వాటిక నిర్మాణానికి మట్టి సేకరణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, కర్ర సాంబశివారెడ్డి మెరుగు సత్యనారాయణ, బొమ్మరబోయిన వీర బిక్షం, రామచంద్రు, కొత్త సుధాకర్ రెడ్డి, ఎడునూరి రమేష్, చంద జ్యోతి, దావుల స్వప్న వద్దుల వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద ఆదివారం కాటారం డీఎస్పీ రహమాన్‌రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సరైన వాహన పత్రాలు లేని వాహనదారులకు జరీనామానా విధించారు. అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఈ వాహనాల తనిఖీల్లో మహాదేవపూర్ సీఐ కిరణ్, కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణరావు, సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు ఉన్నారు



ఆర్థిక ఇబ్బందులకు తాళలేక వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-టేకుమట్ల



ఆర్థిక ఇబ్బందులకు తాళలేక మండలంలోని కలికోట గ్రామానికి చెందిన కోలాని అశోక్ (35) పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మృతుడు అశోక్ కొంతకాలంగా వ్యవసాయంలో నష్టపోతు, పంటకు పెట్టిన పెట్టుబడి సరిగా రాక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. ఈక్రమంలో అశోక్ మనస్థాపానికి గురై ఈనెల 2న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు చిట్యాల ఆస్పత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య ఉమ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులుగా వైనాల రవీందర్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-టేకుమట్ల



మండల కేంద్రానికి చెందిన వైనాల రవీందర్, మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన కమిటీలో జిల్లా ప్రధాన కార్యదర్శులుగా ఆదివారం నియమించబడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తాము కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి బాధ్యతలు అప్పగించిన భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు, జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, పీసీసీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు.

మల్లంపల్లి జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు

మల్లంపల్లి మండల ఏర్పాటు కోసం
మరో ఉద్యమ కార్యాచరణ
అన్ని పార్టీలతో కలిసి జాక్ ఏర్పాటు
జాక్ అధ్యక్షుడిగా గోల్కొండ రాజు

నవతెలంగాణ- ములుగు



మల్లంపల్లి మండల ఏర్పాటు కోసం ఆదివారం మల్లంపల్లి మండల సాధన సమితి నూతన జేఏసీ ఏర్పాటు చేశారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు,యువకులు, విద్యావంతులు ఒకే తాటి పైకొచ్చి మల్లంపల్లి మండల సాధనకు ఏర్పడిన జేఏసీ కమిటీకి అధ్యక్షుడిగా గోల్కొండ రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్‌ల సమన్వ య అధ్యక్షులుగా చందా కుమారస్వామి, ఎంపీటీసీల సమన్వయ అధ్యక్షులుగా మాచర్ల ప్రభాకర్, గౌరవ అధ్యక్షులుగా ల్యాద శ్యామరావు, బత్తోజు ద్రోణాచారి, గుండెబోయిన చంద్రయ్య, దండిగా వెంకన్న, ప్రధాన కార్యదర్శులుగా ఎడ్ల అనిల్ రెడ్డి, కుక్కల సంపత్‌లను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ముత్యాల వెంకటేశ్వర్లు, మహమ్మద్ జానీమియా, రవిబాబు, చీదర సంతోష్, బొమ్మెది రాజమొగిలి, బండి బాబు, సమన్వయ కమిటీ అధ్యక్షులుగా గోల్కొండ రవి, గొర్రె కుమార్ యాదవ్, వేముల శ్రీనాథ్, కత్తి హరీష్ గౌడ్‌కార్యదర్శులు: చిట్టి రెడ్డి రామ్ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి , మొర్రి రాజు, చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,చంద రాము , పొనుగంటి రవి , బోయిని సాంబయ్య అంకం సురేశ్, బైకాని మహేందర్, అజ్మీర యాకూబ్, మీడియా ఇన్‌చార్జ్‌గా గాజు అజయ్, కోశాధికారిగా గుమ్మడవెల్లి వాసుతోపాటు కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన సలహాదారులుగా కత్తి మొగిలి, వనమ శ్రీనివాస్ ,వనపకాల దిలీప్, కానుగంటి సతీష్ , అల్లెపు రాజు , అమత రాజు , చిమ్మని నరేశ్‌ను ఎన్నుకున్నారు. అనంతరం జేఏసీ అధ్యక్షునిగా ఎన్నికైన గోల్కొండ రాజు మాట్లాడారు. సాధన సమితి చేసిన పోరాటానికి మద్దతుగా అన్ని రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మండల కోసం పోరాడడానికి సిద్ధం అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మండల సాధన సమితి ఆధ్వర్యంలో నాలుగు సంవత్సరాలుగా మండలం కోసం వివిధ రూపల్లో ఉద్యమ కార్యక్రమాలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఉద్యమం ఉధృతం చేసే కార్యక్రమంలో భాగంగా మల్లంపల్లి జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల నుండి పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారని, ప్రభుత్వం వెంటనే మల్లంపల్లి మండల హామీని నిలబెట్టుకోవాలని కోరారు. లేదంటే రానున్న రోజుల్లో మండలం కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

హత్యా రాజకీయాలకు మంథని నియోజకవర్గం అడ్డాగా మారింది

నన్ను చంపడానికి కుట్రలు జరుగుతున్నాయి
ఆత్మీయ సమ్మేళనంలో చల్ల నారాయణరెడ్డి

నవతెలంగాణ- కాటారం



హత్యా రాజకీయాలకు మంథని నియోజకవర్గం అడ్డాగా మారిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాటారం పీఏసీ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎల్‌జి గార్డెన్ లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛందంగా ఇంత మంది ప్రజలు సభకు రావడం ఎంతో సంతోషం కలిగించందన్నారు. నా ప్రాణం ఉన్నంతవరకు మంథని నియోజకవర్గంలో సేవ చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మంథని నియోజకవర్గంలో సర్వే చేపించి అభ్యర్థిని మార్చాలని అన్నారు. పుట్ట మధు వల్ల పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. తనను చంపడానికి కొండగట్టులోని ఒక రిసార్ట్‌లో 80 మంది ముఖ్య అనుచరులతో సమావేశం ఏర్పాటు చేశారని ఆరోపించారు. మంథని టికెట్టు ఆశించినందుకు గన్మెన్లను కూడా తొలగించారని తెలిపారు. ఒకప్పుడు మంథనిలో గోదావరి ప్రవహించేదని నేడు హత్య రాజకీయాలకు నిలియంగా మారిందని పేర్కొన్నారు. పుట్ట మధు గెలిచినప్పటి నుండి మంతిని నియోజకవర్గంలో వారి అనుచరుల ఆగడాలు పెరిగిపోతున్నాయని, హత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజ్ బ్యాక్ వాటర్‌తో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని కనీసం ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకెళ్లలేదని ఆరోపించారు. 80 వేల కోట్లతో ఈ ప్రాంతంలో ప్రాజెక్టులు కట్టారని, ఈ ప్రాంతంలో ఉన్న చిన్న కాలేశ్వరం విషయంలో సహాయ క్యాబినెట్ పదవిలో ఉండి కూడా ఎందుకు స్పందించలేదని అన్నారు. కమిషన్ల కోసం పాకులాడాడు కానీ ఈ ప్రాంత ప్రజల బాగు కోసం ఇలాంటి ప్రయోజనం చేయలేదని అన్నారు. భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని రాకేష్, పుట్ట మధు గెలుపు కోసం ఎంతో కృషి చేశానని తెలిపారు. బహుజన వాదం చెప్పుకుంటూ తిరుగుతూ బీసీ ప్రజాప్రతినిధులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పుట్ట మధు వెంట తిరిగే వ్యక్తులకు మాత్రమే వచ్చేలా వ్యవహరిస్తున్నారని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని తెలిపారు.దుదిల్ల శ్రీధర్ బాబు, పుట్ట మధు ఈ ప్రాంత లో ఏలాంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. పార్టీకి విధేయులం కానీ వ్యతిరేకులం కాదని నారాయణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జగన్ మోహన్ రావు, ఎంపీపీ ఆరెల్లి దేవక్క-కొమురయ్య గౌడ్,సర్పంచ్ బక్కా రావు,చిల్లపల్లి ఎంపీటీసీ రాజయ్య పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ గుడిసె గట్టయ్య, సర్పంచులు నర్సింగారావు, రమేష్, చీర్ల బాపు రెడ్డి, మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య, ఉపసర్పంచ్ రమేష్ రమేష్, అర్జయ్య, మల్లేష్, రాజు, తోడే వీరారెడ్డి, పాల్గొన్నారు.

ఆదివాసీల వేగు చుక్క దబ్బకట్ల నర్సింగరావు

టీడబ్ల్యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పొదెం కృష్ణప్రసాద్
దబ్బకట్ల నర్సింగరావు ఆశయాలను కొనసాగిస్తాం

నవతెలంగాణ - ములుగు



ఆదివాసీల వేగు చుక్క దబ్బకట్ల నర్సింగరావు అని టీడబ్ల్యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పొదెం కృష్ణప్రసాద్ అన్నారు. తుడువు దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బకట్ల నర్సింగరావు 3వ వర్ధంతి సభ ఆదివారం నిర్వహించారు. అనంతరం ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్ల సుమన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో టీడబ్ల్యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దశాబ్దాలుగా ఆదివాసీల జీవన విధానాలను పట్టించుకోలేదని, దీంతో విద్య, ఉద్యోగ రాజకీయ, ఉపాధి రంగాల్లో ఆదీవాసీలు అన్యాయానికి గురయ్యారన్నారు. ఈక్రమంలో దబ్బకట్ల నర్సింగరావు ఆదివాసీల పక్షాన పోరాటాలు చేశాడన్నారు. 1996 ఆగస్ట్ 6తేదీన రాష్ట్రంలోని 30 తెగలను కలుపుకొని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ సంఘాన్ని ఏర్పాటు చేశారన్నారు. 1995 స్థానిక సంస్థల ఎన్నికలో కమ్యూనిస్టు పార్టీల సహకారాన్ని అందిపుచ్చుకుని నాటి వరంగల్ ఇప్పటి ములుగు జిల్లాలోని ములుగు మండలంలోని రాయినిగూడెం ఎంపీటీసీగా పోటీ చేసి గెలిచారన్నారు. తదనంతరమే తుడుందెబ్బ సంఘన్ని స్థాపించి ఆదివాసీల హక్కులు, చట్టాలు, రిజర్వేషన్,ఏజెన్సీ ప్రాంతంలో అన్యాక్రాంతం అవుతున్న భూముల గురించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా తుడుందెబ్బ వ్యవస్థాపకునిగా కార్యాచరణ చేపట్టారన్నారు. నాటి నేటి వరకు ఆదివాసీల పక్షాన పోరాడుతూనే ఉందన్నారు. తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు చింత కృష్ణ, ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజాలభిక్షపతి గౌడ్,ములుగు జిల్లా కళాబృంద్ధం అధ్యక్ష సభ్యులు రేలా విజయ్, రహిముద్దీన్,వవిలాల రాంబాబు, వెంకట్రామ్,నల్లమల సినిమా దర్శకులు ఏం రవి చరణ్, దళిత శక్తి పార్టీ నాయకులు కరుణ్, రణప్రతాప్, యాకన్న, దళిత శక్తి పోగ్రాం నాయకులు సాగర్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సైగా ఎంపికైన రచిత్రకు ఘన సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

సివిల్ ఎస్సై ఫలితాల్లో మండలంలోని చిన్నతూండ్ల గ్రామానికి చెందిన నారా లక్ష్మీ-రామయ్య దంపతుల కూతురు నారా రచిత్ర ఇటీవల వెలువడిన ఫలితాల్లో ఎస్సైగా ఎంపికైయింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య తోపాటు పలువురు ఆదివారం శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించి అభినందించారు.రచిత్ర ఎస్సైగా ఎంపిక పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం లక్ష్మయ్య కమలాకర్ రావు,నారాయణ రావు, మొగిలి, మహేందర్ రావు, దిలీప్ రావు, రాములు,సత్యనారాయణ రావు,కోట లక్ష్మయ్య, పోట్ల రాజమ్మ, ప్రకాష్ రావు, అవినాష్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన బొల్లికొండ రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా స్థానిక పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కోయ్యడ చంద్రశేఖర్‌గౌడ్ ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు సహాయం చేయడంలో సంతోషం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పండగలా హరిత మహోత్సవం...

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని తస్సర్ కాలనీ ఈద్గా మైదానం ఆవరణలో ఆదివారం సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో హరిత మహోత్సవం పండుగలా చేపట్టారు. మానవాళి మనుగడ కు చెట్లే ప్రాణాధారమని, చెట్టుంటేనే జీవ పర్యావరణం ఉంటుందని జామా మసీద్ సదర్ మైమూద్ ఖాన్ అన్నారు. హరితహారంలో నాటిన మొక్కలు భవిష్యత్తు తరాలకు ప్రాణ వాయువు లాంటివని సర్పంచ్ శ్రీపతిబాపు వివరించారు. తెలంగాణకు హరితహారం సంతృప్తినిచ్చే గొప్ప ప్రజాహిత కార్యక్రమని, దానిలో అందరూ పాల్గొనాలని ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు అలీం ఖాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, గ్రామ కార్యదర్శి సమ్మయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవలిక, ఉపాధి హామీ కూలీలు, తదిదరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్‌కు మంత్రి పరామర్శ

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ మాతృమూర్తి పోరిక మంగమ్మ ఇటీవల మృతిచెందారు. ఆదివారం ములుగు జిల్లాలోని పోరిక గోవింద నాయక్ నివాసానికి రాష్ట్ర గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ వెళ్లి పోరిక మంగమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పోరిక గోవింద నాయక్‌ను పరామర్శించిన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మహదేవపూర్

33/11కేవీ విద్యుత్ మరమ్మత్తుల దృష్ట్యా నేడు(సోమవారం) ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటవరకు మహాదేవపూర్ మండలంలో పెద్దంపేట, సూరారం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన దాసారపు విరస్వామిపై దాడి చేసిన ఇందారపు రాజమొగిలి, అడవి రాజు, సతీష్‌పై కేసు నమోదు చేసినట్లు కొయ్యూర్ ఏఎస్ఐ కుమారస్వామి తెలిపారు. ఏఎస్ఐ కథనం ప్రకారం విరస్వామి పొలాన్ని దున్నుమని రూ.2వెలు వారం రోజుల క్రితం ఇచ్చాడని, ఈ క్రమంలో శనివారం పొలం దున్నాలని రాజమొగిలిని అడుగగా అకారణంగా దూషిస్తూ రాజమొగిలితో అడవి రాజు, సతీష్ ఓదాడి చేసినట్లు వీరస్వామి పిర్యాదు చేశాడన్నారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ చెప్పారు.







